నవతెలంగాణ

ఖమ్మం

1

బుధవారం | ఏప్రిల్ 17, 2024 | www.navatelangana.com

ఐపీఎస్‌కు ఎంపికైన 'సాయి అలేఖ్య'కు సీపీఐ(ఎం) అభినందనలు

నవ తెలంగాణ - బోనకల్

మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన రావూరి సాయి అలేఖ్య ఐపిఎస్ కు ఎంపిక కావటం పట్ల గోవిందాపురం ఎల్ గ్రామ సీపీఐ(ఎం) నాయకులు అభినందనలు తెలిపారు. సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు, గోవిందాపురం ఎల్ గ్రామ శాఖ కార్యదర్శిలు ఏడు నూతల లక్ష్మణరావు, కోట కాటయ్య లక్ష్మీపురం ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత లక్ష్మీపురం సొసైటీ అధ్యక్షులు మాదినేని వీరభద్రరావు, సీనియర్ నాయకులు మాదినేని నారాయణ, సొసైటీ డైరెక్టర్ కళ్యాణపు శ్రీనివాసరావు, సీపీఐ(ఎం) నాయకులు కళ్యాణపు బుచ్చయ్య, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, పొన్నం రాంబాబు, కారంగుల చంద్రయ్య, మాజీ సర్పంచ్ కొమ్ము కమలమ్మ తదితరులు అభినందనలు తెలిపారు.

అగ్ని ప్రమాద నివారణపై అవగాహన

నవతెలంగాణ-మధిర

అగ్ని ప్రమాదాల నివారణపై మంగళవారం అగ్నిమాపక శాఖ అధికారులు ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మధిర పట్టణంలోని లక్కీ టవర్ అపార్ట్మెంట్ ఆవరణలో అగ్ని ప్రమాదాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాద నియంత్రణకు పాటించాల్సిన నియమాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది రాంబాబు, నాగేశ్వరరావు, రామిరెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

నవతెలంగాణ-కల్లూరు

మండల పరిధిలోని తాల్లూరు వెంకటాపురం గ్రామంలో చెరువు పూడికతీత పనుల్లో భాగంగా, గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు మంగళ వారం గ్రామ సెక్రటరీ జి.లావణ్య ఆధ్వర్యంలో కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర శేషగిరిరావు చేతుల మీదుగా వారు అందజేశారు. అనంతరం శేషగిరిరావు మాట్లాడుతూ.. రోజు రోజుకు పెరుగుతున్న అత్యధిక ఉష్ణోగ్రతల వల్ల బాటసారులు, ప్రయాణికులు, ఉపాధి హామీ కూలీల ఎండలు కారణంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలనే దృక్పథంతో ఇటువంటి నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. గ్రామ కార్యదర్శి లావణ్యను శేషగిరి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు జొన్నలగడ్డ ప్రసాదు, పీ.జొన్నలగడ్డ బాలరాజు, పంచాయతీ సిబ్బంది, మిద్దె వెంకటేశ్వర్లు, మోదుగు, ప్రవీణ్ పోచవరం సొసైటీ మాజీ సభ్యులు రామిశెట్టి కృష్ణయ్య ఫీల్డ్ అసిస్టెంట్ మోదుగు బాబు, మోదుగు యేసురాజు పాల్గొన్నారు.

తలసేమియా వ్యాధిగ్రస్తులకు... రక్తదానం చేసిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు

నవతెలంగాణ-బోనకల్



టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా తలసేమియా వ్యాధిగ్రస్తుల సహాయార్థం నిర్వహించిన రక్తదాన శిబిరంలో మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు మంగళవారం ఖమ్మంలో రక్త దానం చేశారు. కంభం రమేష్ (పిఎస్ రామాపురం), జి.శ్రీనివాస్ (పిఎస్ నారాయణపురం), వి.ప్రమీల (జెడ్పీఎస్ఎస్ రావినూతల), పి.గోపాల్ రావు (పిఎస్ రావినూతల హెచ్ డబ్ల్యు) రక్తదానం చేశారు. రక్తదానం చేసి ప్రాణదాతలు అయిన ఉపాధ్యాయులను మండల విద్యాశాఖాధికారి మలినీడు ఇందిరాజ్యోతి టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లం కొండ రాంబాబు, జిల్లా నాయకులు సద్దా బాబు, మండల అధ్యక్షులు భూపతి ప్రీతం, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, మండల నాయకులు అభినందించారు.

ఎమ్మెల్యేను కలిసిన పట్టణ టైలర్స్ నాయకులు

- సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-సత్తుపల్లి

సత్తుపల్లి పట్టణంలోని టైలర్లు వారి సంఘ అధ్యక్షుడు పి ఉమామహేశ్వరరావు (సత్య టైలర్స్) ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. రెడీమేడ్ దుస్తులు రావడంతో కుట్టుపని చాలా వరకు తగ్గి టైలర్ల కుటుంబ జీవనం దయనీయంగా మారిందని ఎమ్మెల్యేకు వివరించారు. కుట్టుకూలి గణనీయంగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే ముందు వాపోయారు. పట్టణంలో చాలామంది టైలర్లకు సొంతిండ్లు లేవన్నారు. చాలీచాలని సంపాదనతో అద్దె ఇండ్లలో ఉండటం మరింత భారమైందన్నారు. అర్హులైన టైలర్లకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించాలని, టైలర్లు ఆర్థికంగా నిలదొక్కుకొనేందుకు ప్రభుత్వం నుంచి సాయం అందేలా చూడాలని ఎమ్మెల్యే రాగమయి దయానంద్‌ను కోరారు. ఇటీవల జరిగిన టైలర్ల సంఘ ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నికైన ఉమామహేశ్వరరావును ఎమ్మెల్యే రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సన్మానించారు. కార్యక్రమంలో టైలర్లు మదన శ్రీనివాసరావు, గ్రేస్‌వేణి, లలిత, ఎస్కే సుభాని, అంగులూరి వెంకటాచారి, ఖమ్మంపాడు శ్రీనివాసరావు, అడపా సుబ్బారావు (బాడీలైన్) పాల్గొన్నారు. మండల టైలర్స్ కమిటీ అధ్యక్షుడిగా అల్లాడి రాముని ఎన్నుకున్నట్లు ఉమామహేశ్వరరావు తెలిపారు.

త్రివేణి పాఠశాలలో శ్రీరామనవమి ఉత్సవాలు

నవతెలంగాణ-ఖమ్మం



ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సిబ్బంది అందరూ కలిసి విద్యార్థిని విద్యార్థుల చేత శ్రీ సీతారామచంద్ర స్వామి వారి మూర్తులకు పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు వడపప్పు పానకం పులిహోరలు విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ శ్రీరామచంద్రుడు మర్యాద పురుషోత్తముడని, రామచంద్రుని నుండి మర్యాద, సాత్వికమైన జీవనం, పితృభాక్య పరిపాలన మొదలైన ఉత్తమ లక్షణాలను విద్యార్థులు అలవర్చుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ శ్రీరాముడు ప్రపంచానికి ఆదర్శ పురుషుడని ఆ పురుషోత్తముని జీవనం మానవాళికి నిత్యం ఆచరణీయమని, అదే విధంగా విద్యార్థిని, విద్యార్థులు శ్రీరాముని జీవనాల నుంచి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సీఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, అశోక్, క్యాంపస్ ఇన్‌చార్జీ చార్లెస్, సందీప్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు సాయం సంధ్య వేళలో రాములోరి కల్యాణం

- హాజరుకానున్న రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి దంపతులు

నవతెలంగాణ ముదిగొండ

మండల పరిధిలో ముత్తారం (చిన్న భద్రాచలంగా పిలవబడే) గ్రామంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారామచంద్ర స్వామి దేవాలయంలో బుధవారం సాయం సంధ్య వేళలో రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా జరగనున్నది. ప్రతి ఏడాది ముత్తారం దేవాలయంలో నిర్వహించే శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా ఈ ఏడాది కూడా జరిగే రాములోరి కల్యాణంలో, ఈప్రాంత భక్త, ప్రజానీకం అధికసంఖ్యలో పాల్గొని కనుల పండుగగా తిలకించనున్నారు. భద్రాచలంలో ఉదయం శ్రీరాముని కళ్యాణం జరిగితే ముత్తారంలో సాయంత్ర వేళలో జరగటం విశేషం. భద్రాచలంలో రాముల వారి కళ్యాణ ముగియగానే అక్కడ నుండి ముత్యాల తలంబ్రాలు, స్వామి వారి పట్టు వస్త్రాలు ముత్తారం తీసుకొచ్చి దేవాలయ ఇంచార్జ్ ఈవో రెంటాల సమత పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు బోర్రా వాసుదేవాచార్యులు, శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో కల్యాణం వైభవంగా జరుపనున్నారు.
ముఖ్యఅతిథిగా మల్లు మల్లు భట్టి విక్రమార్క దంపతులు హాజరు.
ముత్తారం సీతారామచంద్రస్వామి ఆలయంలో జరిగే శ్రీరాముని కల్యాణ వేడుకకు రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కనందిని దంపతులు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

నవతెలంగాణ-పెనుబల్లి

ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గాయం తిరుపతిరావు కోరారు. మండలంలో మంగళవారం తాళ్లపెంట గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చటాన్ని నీరుగార్చి కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే విధంగా చేస్తుందని విమర్శించారు. బడ్జెట్లో ఉపాధి హామీ చట్టానికి నిధులు అరకొరగా కేటాయించడం వల్ల పని దినాలు తగ్గిపోవడంతో పాటు పని విధానాల్లో మార్పులు తీసుకువచ్చి కూలీల సంఖ్య తగ్గించడం వేతనాలు తగ్గించాలని ప్రభుత్వం చేస్తుందని అన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్, మే, జూన్ మాసాలలో ఉపాధి హామీ కూలీలకు సమ్మర్ అలవెన్స్ కొనసాగించాలని కోరారు. అదే విధంగా కూలీలకు 200 రోజులు పని దినాలతో పాటు కనీస వేతనం రోజు కూలి రూ.600 చెల్లించాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు ప్లేసిప్పులతో పాటు వారం వారం డబ్బులు ఇవ్వాలని, పనిచేసే ప్రదేశంలో కూలీలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి కూలీలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తడికమళ్ళ చిరంజీవి, అంజనేయులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి వీపీ. గౌతమ్

నవతెలంగాణ-ఖమ్మం



రేపటి నుండి నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ.గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌తో కలిసి నామినేషన్ ప్రక్రియపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 18 నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణ ఉన్నట్లు, ఈ నెల 21న ఆదివారం మినహాయించి, మిగతా 7 రోజులు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. నామినేషన్ వేయడానికి వచ్చు అభ్యర్థికి సంబంధించి 3 వాహనాలు మాత్రమే అనుమతించబడునని, మిగతా వాహనాలు 100 మీటర్ల దూరంలో ఉండాలన్నారు. నూతన కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో నామినేషన్లు స్వీకరించనున్నట్లు, రిటర్నింగ్ అధికారి చాంబర్‌లో ఒకేసారి ఐదుగురికి మాత్రమే అనుమతి ఉందని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఒక ప్రపోజర్, గుర్తింపు పొందని పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు 10 మంది ప్రపోజర్లు ఉండాలన్నారు. పోటీచేయు అభ్యర్థులు దేశంలో ఎక్కడైనా ఓటు హక్కు కలిగి ఉండవచ్చని, ప్రపోజర్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో ఓటుహక్కు కలిగి ఉండాలన్నారు. బ్యాలెట్ పేపర్‌లో ముద్రణకు చిహ్నాలు ఎన్నికల సంఘం నుండి వస్తాయని, ఫోటోల విషయంలో అభ్యర్థులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ నెల 26న అదే ఛాంబర్‌లో స్క్రూటిని ప్రక్రియ చేపట్టబడుతున్నట్లు తెలిపారు. ఈ నెల 29, మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపసంహరణకు గడువు ఉన్నట్లు తెలిపారు. ఉపసంహరణకు అభ్యర్థులకు కలెక్టరేట్‌లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసి, లేటెస్ట్ నామినేషన్ పత్రం ప్రింట్, అఫిడవిట్ పత్రాలను అందుబాటులో ఉంచినట్లు, దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నామినేషన్ ఫారం-2ఏలో, అఫిడవిట్ ఫారం-26లో సమర్పించాలన్నారు. అఫిడవిట్‌లో అన్ని కాలమ్‌లు పూర్తి చేయాలన్నారు. అభ్యర్థులు ఎన్నికల ఖర్చు విషయమై తాజా బ్యాంక్ ఖాతాలు తెరవాలని, ఎన్నికల సంబంధ లావాదేవీలన్ని ఈ ఖాతా ద్వారానే జరపాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు అయితే, రూ. 12 వేల 5 వందలు, మిగతా అభ్యర్థులకు రూ. 25 వేలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ స్వీకరణ చెక్ లిస్ట్ అందజేసి, దాని ప్రకారం సిద్ధం చేసుకోవాలని, నామినేషన్ ప్రక్రియ అంతా సీసీ టీవీ కెమెరాల నిఘా ఉంటుందని, ఎన్నికల సంఘానికి లైవ్ టెలికాస్ట్ అవుతుందని, ప్రతిదీ రికార్డ్ అవుతుందని వివరించారు. ఈ నెల 17 న వ్యయ పరిశీలకులు, 23న సాధారణ, పోలీస్ పరిశీలకులు జిల్లాకు రానున్నట్లు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్రియాశీలకంగా పనిచేస్తున్నట్లు, ఎస్ఎస్టీ టీములు ఈ నెల 18 నుండి పనిచేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 102 కేసులు నమోదు అయినట్లు, 96 మద్యం కేసులు ఉన్నట్లు, రూ. 1.50 కోటి నగదు సీజ్ చేసినట్లు చెప్పారు. నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కాగానే నిఘాను పటిష్ఠం చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు ఎన్నికల్లో ఎవరైనా ధన, మద్యం, ప్రలోభాలు, బెదిరింపులకు గురిచేస్తే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఎ.గౌస్, జిల్లా ఉపాధికల్పనాధికారి కే.శ్రీరామ్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, మదన్ గోపాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ షెడ్యూల్ పాటించని పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-వైరాటౌన్

తెలంగాణ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ పరీక్షలు నిర్వహించడానికి నిర్ణయించిన షెడ్యూల్ కంటే ముందే అత్యుత్సాహంతో కొంతమంది ప్రయివేట్ కార్పొరేట్ యాజమాన్యాలు పరీక్షలు నిర్వహించి ఇష్టానుసారంగా వ్యవహరించడం పట్ల ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం వైరా డివిజన్ కమిటీ మండిపడింది. తక్షణమే జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి అట్టి పాఠశాలలను గుర్తించి వాటి గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ వైరా డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు పుప్పాల నాగరాజ్, కోటా ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గుర్తింపును రద్దు చేయకుండా అధికారులు కాలయాపన చేస్తే విద్యార్థులుగా ప్రత్యక్ష ఉద్యమాల ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఫైన్ విధించి చేతులు దులుపుకోవడం కాకుండా వారి పట్ల కఠినంగా వ్యవహరించి భవిష్యత్తులో ఇలాంటి సందర్భాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అత్యుత్సాహాన్ని ప్రదర్శించి ముందస్తుగా పరీక్షలు నిర్వహించడం మానుకోవాలని, లేదంటే భవిష్యత్తులో పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని, అలాంటి యాజమాన్యాలపై తీవ్రంగా ధ్వజమెత్తారు. ప్రభుత్వం ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం కాకుండా ఏకంగా మూడుసార్లు పరీక్షలు వాయిదా వేయడం గందరగోళానికి గురిచేసిందని, ఈ కారణం చేతనే యాజమాన్యాలు ముందస్తు పరీక్షలు పెట్టుకోవాల్సి వచ్చిందని, పాఠశాల విద్యాశాఖ కూడా ఈ తప్పిదానికి బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ నాయకులు వేమూరి అజయ్, తంబాల యశ్వంత్, కందుల చరణ్, సంతోష్, గోపీచంద్, బాణాల ఊహ, పావని తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ సంస్థల అభివృద్ధికి మోడీ గ్యారంటీ

- రైతులు, నిరుద్యోగులు, పేదలకు లేని గ్యారంటీ

నవతెలంగాణ-వైరాటౌన్

భారతదేశానికి నరేంద్ర మోడీ గ్యారంటీ పేరుతో భారతీయ జనతా పార్టీ పార్లమెంటు ఎన్నికలు సందర్భంగా ఏప్రిల్ 14న విడుదల చేసిన ఎన్నికల మానిఫెస్టో కార్పొరేట్ సంస్థల మరింత అభివృద్ధి మోడీ గ్యారంటీ లాగా, రైతులను ఆత్మహత్యల వైపు నెట్టేసే విధంగా ఉందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మండలంలోని గోల్లెనపాడు గ్రామంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు జరిగిన కార్యక్రమంలో బొంతు రాంబాబు మాట్లాడుతూ దేశంలో రైతాంగానికి మద్దతు ధరలకు గ్యారంటీ, రైతులు రుణమాఫీ కావాలని, 2018 నుంచి రైతులు ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారని, కనీసం మద్దతు ధరలకు గ్యారంటీ మాటా కూడా లేకుండా బీజేపీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉందని అన్నారు. మద్దతు ధరలు పెంచుతాం అంటున్నారు, కానీ ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు ఇతర ఇన్‌పుట్ ధరలు పెరుగుదల, దేశంలో ద్రవ్యోల్బణం, వాతావరణ మార్పులు ప్రభావం పరిగణలోకి తీసుకుని మద్దతు ధరల నిర్ణయం ఉంటుందని గ్యారంటీ ఎందుకు ఇవ్వటం లేదని అన్నారు. భారతరత్న స్వామినాథన్ కమిషన్ సూచించిన వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధర సి2050కి గ్యారంటీ ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, గ్రామ అధ్యక్షులు ఆళ్ళ శ్రీనివాస్, కార్యదర్శి వెంపటి రాజా, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు నల్లమోతు వెంకటనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కంచర్ల శ్రీనివాసరావు, నల్లమోతు రాజా బాబు, కొణిదన ధర్మారావు, పద్మా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

యోగాపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-ఖమ్మం రూరల్

మండల పరిధిలో మద్దులపల్లిలోని సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ గురుకుల కళాశాలలో సహజ యోగా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం యోగాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్గనైజేషన్ బాధ్యులు చెరుకూరి లక్ష్మీ, రాసాల నాగలక్ష్మీ మాట్లాడారు. యోగా ఆసనాల గురించి విద్యార్థులకు వివరించారు. ఒత్తిడికి గురవుతున్న నేటి యువతకు యోగా ఎంతో మేలు చేస్తుందన్నారు. ఒత్తిడి రహిత ఆరోగ్యవంతమైన జీవితానికి యోగా ఎంతో ముఖ్యమని వివరించారు.

టీఎన్జీవోస్ నేతలపై సస్పెన్షన్ వేటు

- ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా రాజకీయ నేతల ఫొటోలతో ప్రకటన
- వివరణతో సంతృప్తి చెందని ఎన్నికల కమిషన్..
- అఫ్జల్‌హసన్, సాగర్‌పై వేటు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కే అఫ్జల్‌హసన్, ఆర్‌వీ సాగర్‌పై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ సస్పెన్షన్ వేటు వేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా ఉగాది సందర్భంగా ఈనెల 9వ తేదీన వీరిద్దరూ అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఓ పత్రికకు శుభాకాంక్షల ప్రకటన ఇచ్చారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, ఖమ్మం ఏడీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న అఫ్జల్‌హసన్, ఖమ్మం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ కార్యాలయంలో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్‌వీ సాగర్ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తూ పత్రికా ప్రకటన ఇచ్చారని ఆరోపిస్తూ బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గెల్లా సత్యనారాయణ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులైన వీరిద్దరి పేరిట వెలువడిన ఆ పత్రికా ప్రకటనలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులు మల్లు భట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఫొటోలతో శుభాకాంక్షలు తెలపడాన్ని ఎన్నికల కమిషన్ తప్పుపట్టింది. ప్రభుత్వ ఉద్యోగులై ఉండి ఓ పార్టీకి అనుకూలంగా ప్రకటన ఇవ్వడాన్ని తప్పుబడుతూ మెమో జారీ చేసింది. దీనిపై వీరి ఇద్దరితో పాటు ఆ పత్రిక యాజమాన్యం వివరణ ఇచ్చింది. దానిలో జనవరి 1వ తేదీ నూతన ఆంగ్ల సంవత్సరం రోజున ఇచ్చిన ప్రకటనను స్థల భావం రీత్యా అప్పుడు ప్రచురించలేకపోయామని పేర్కొంది. తెలుగు సంవత్సరాది ఉగాది, రంజాన్ సందర్భంగా ఈనెల 9వ తేదీ ఉగాది నాడు యథాతథంగా ప్రచురించామని తెలిపింది. ఉద్యోగులు, పత్రిక ఇచ్చిన వివరణ పట్ల సంతృప్తి చెందని ఎన్నికల కమిషన్ టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అఫ్జల్‌హసన్, ఆర్‌వీ సాగర్‌పై సస్పెన్షన్ వేటు వేసింది. ఈ సస్పెన్షన్ ఉత్తర్వులు అమల్లో ఉన్నంత కాలం వీరిద్దరూ జిల్లా కేంద్రాన్ని విడిచి వెళ్లవద్దని ఎన్నికల కమిషన్ సూచించింది. నియమ నిబంధనల ప్రకారం సస్పెన్షన్ కాలానికి నెలవారీ వేతనం చెల్లిస్తారు. తమ నేతల సస్పెన్షన్‌పై టీఎన్జీవో యూనియన్ ఉద్యోగులు ఆగ్రహంతో ఉన్నారు. దీని వెనుక మరో ఉద్యోగ సంఘం ఉన్నట్లు అనుమానిస్తున్నారు.

స్కాలర్షిప్ గడువు పొడిగించాలి

నవతెలంగాణ-ఖమ్మం

స్కాలర్షిప్ గడువును పొడిగించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. మస్తాన్ కోరారు. మంగళవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాలలో ఉన్న విద్యార్థులు స్కాలర్షిప్ గడువు అయిపోయినందువల్ల స్కాలర్షిప్ గడువును పొడిగించాలని కోరుతూ కళాశాల ప్రిన్సిపాల్ జాకిరిల్లకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నందువల్ల విద్యార్థులు స్కాలర్షిప్ అప్లై చేసుకోవడం అడ్డంకిగా మారిందని, విద్యార్థులకు క్యాస్ట్ సర్టిఫికెట్లు ఆలస్యంగా రావడం వల్ల విద్యార్థులు స్కాలర్షిప్ అప్లై చేసుకోవడంలో ఆలస్యం జరిగిందని, స్కాలర్షిప్ తేదీని పొడిగించాలని కోరారు. సమస్యను పరిష్కరించని యెడల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

'తాతా మధు ఒంటెద్దు పోకడలతో బీఆర్ఎస్ ఓటమి'

నవతెలంగాణ-కారేపల్లి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు ఒంటెద్దు పోకడలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఓటమి పాలైందని కారేపల్లికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు సోమందుల నాగరాజు ఆరోపించారు. మంగళవారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ తాతా మధు విధానాలు నచ్చక అనేక మంది బీఆర్ఎస్ కార్యకర్తలు పార్టీలు మారుతున్నారని, దీనిని రాష్ట్ర నాయకత్వం గమనించాలని కోరారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తాతా మధు చేసే పనులతో బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు ఓడిపోక తప్పని పరిస్థితి ఉందన్నారు. ఎంపీగా నామా నాగేశ్వరరావు గెలుపును అడ్డుకోవాలని చూస్తున్న తాతా మధుపై ఇప్పటికైనా చర్యలు తీసుకోని పార్టీని కనుమరుగు కాకుండా కాపాడాలని నాగరాజు బీఆర్ఎస్ అధినేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులను కోరారు.

అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీల వితరణ

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లిలోని బీసీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రానికి మైనార్టీ నాయకులు ఎస్‌కె.గౌసుద్దీన్ 10 కుర్చీలను వితరణ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో కుర్చీలు లేక చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకున్న గౌసుద్దీన్ స్పందించి కుర్చీలను వితరణ చేశారు. అంగన్‌వాడీ సెంటర్‌కు కుర్చీల వితరణ కార్యక్రమంలో టీచర్ రఘుపతి, మాజీ వార్డు సభ్యులు టంటం వెంకన్న, గ్రామపెద్దలు సమయ్య, షేక్ సద్దాం, బూది, ఖలిలుల్లాఖాన్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి పుట్టిన రోజున విద్యార్థులకు దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-కారేపల్లి

చిన్నారి పుట్టిన రోజు సందర్భంగా తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుస్తులు అందజేసి దాతృత్వం చాటుకున్నారు. కారేపల్లికి చెందిన ఎన్ఆర్ఐ దంపతులు బానోత్ వంశీకృష్ణ-దివ్యశ్రీ లు తమ గారాల పట్టి మౌక్తిక నైరా పుట్టిన రోజును మంగళవారం కారేపల్లి మండలం పోలంపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ టీ షర్ట్‌లను చిన్నారి తాతయ్య నాయనమ్మ బానోత్ చిన్న కోటి-మంగమ్మ, ఎన్ఆర్ఐల మిత్రులు అంగోత్ రమేష్ చేతుల మీదిగా విద్యార్థులకు అందజేశారు.

రిజిస్ట్రేషన్లు డైరెక్టుగా వచ్చి చేసుకోవచ్చు

- డాక్యుమెంట్ రైటర్స్ అవసరం లేదు
- లబ్ధిదారుడే నేరుగా డాక్యుమెంట్ రాసుకోవచ్చు
- వైరా సబ్ రిజిస్టర్ కరుణ

నవతెలంగాణ-వైరాటౌన్



సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకునేవారు నేరుగా రిజిస్టర్ కార్యాలయాన్ని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, డాక్యుమెంట్ రైటర్స్ ను ఆశ్రయించాల్సిన అవసరం లేదని వైరా సబ్ రిజిస్టర్ కరుణ తెలిపారు. మంగళవారం రిజిస్ట్రార్ కరుణ మాట్లాడుతూ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి సంబంధించిన ఎలాంటి రిజిస్ట్రేషన్ అయిన అవి నేరుగా చేసుకునే విధంగా అవకాశం ఉందని, దానిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మధ్యలో ఎవరిని నమ్మి ఎవరు వద్దకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిన అవసరం లేదని నేరుగా వచ్చి రిజిస్ట్రేషన్ చేయాలి, ఏ విధంగా చేయాలని రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అడిగి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. డాక్యుమెంటేషన్ చేయవలసిన అవసరం లేదని ఎలాంటి వ్యక్తులు మీ వద్దకు వచ్చి రిజిస్ట్రేషన్ సంబంధించి మాయ మాటలు చెప్పి మిమ్మల్ని మోసం చేయాలని చూస్తే వారి వివరాలు నేరుగా మాకు ఇవ్వాలని ఆమె తెలిపారు. ప్రజల ముఖ్యంగా గమనించాల్సిన విషయం సబ్ రిజిస్టర్ కార్యాలయానికి సంబంధించిన అన్ని పనులు మేము చేస్తాము. డాక్యుమెంటేషన్ మేమే చేయాలని ఎవరైనా చెప్పినా అలాంటి వారి మాటలు అసలు నమ్మొద్దని తెలిపారు.

రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ముండ్లపాటి విజయ నిర్మల

నవతెలంగాణ - బోనకల్



రైతు నేస్తం ద్వారా వీడియో కాన్ఫరెన్స్‌తో రైతులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మండల పరిధిలోని బోనకల్ రైతు వేదికనందు రైతు నేస్తం(వీడియో కాన్ఫరెన్స్) కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారిణి ముండ్లపాటి విజయ నిర్మల, మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య శాస్త్రవేత్తలు, రైతులతో ముఖాముఖి చర్చలు జరిపి, రైతులకు వ్యవసాయంలో ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పరిష్కార మార్గాలు సూచించారు. రైతులు తమ పొలాల్లో సేంద్రియ కర్బన శాతాన్ని పెంపొందించుకోవడం గురించి యాసంగి వరి, మొక్కజొన్న పంటల కోత అనంతరం మిగిలిన వ్యర్థాలను నేలలో కలియదున్నడం ద్వారా నేలకు సేంద్రియ పదార్థం అందించవచ్చునని వివరించారు. పంటల అవశేషాలు కాల్చకుండా, కలియ దున్నడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చునని రైతులకు వివరించారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుత సీజన్ లో రైతులకు మట్టి నమూనా పరీక్షలపై అవగాహన కార్యక్రమం, వేసవి లోతు దుక్కులు, పచ్చిరొట్ట పంటల సాగుపై, వేసవి వడ గాలుల గురించి రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. రైతు భీమా, పీఎం కిసాన్ ఈ-కేవైసి పెండింగ్ ఉన్న రైతులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు సర్వసుద్ధి సరిత(బోనకల్), పల్లెల నాగయ్య(చింతకాని), మందుల రాధ(ముదిగొండ), డి.ఎస్.కే శ్రీనివాసరావు(మధిర), కొండూరి విజయ భాస్కర్ రెడ్డి(ఎర్రుపాలెం), కాసర అనిల్ కుమార్(సాంకేతిక), వ్యవసాయ విస్తరణ అధికారులు నాగినేని నాగసాయి మరీదు త్రివేణి, దారగాని కళ్యాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



న్యాయవాదుల సహకార పరపతి సంఘం ఎన్నికల్లో నలుగురు గెలుపు

నవతెలంగాణ-ఖమ్మం లీగల్

న్యాయవాదుల సహకార పరపతి సంఘం (సొసైటీ) నాలుగు డైరెక్టర్ స్థానాలకు మంగళవారం ఎన్నికలు జరిగాయి. ఈ సంఘంలో న్యావాదులు మొత్తం 472 ఓట్లకు గాను 380 ఓట్లు పోలైనాయి. ఈ ఎన్నికలో ఆరుగురు పోటీ పడుతున్నారు. పలివెల శ్రీలక్ష్మికి 292, అనుమోలు నరసింహారావుకు 242, భూక్యా రమేష్‌కు 219, శ్రీనివాస గుప్తాకు 208 ఓట్లు రాగా గెలుపొందారు. శాతారావు 197, మల్లికార్జునరావు 151 లకు ఓట్లు పోలయ్యాయని ఎన్నికల ఆఫీసర్ జి.రమేష్ ప్రకటించారు. సొసైటీ అధ్యక్షుడిగా కాసర్ల రాజుశేఖరరెడ్డి, ఉపాధ్యక్షుడిగా మహ్మ ద్ రఫీ, ప్రధాన కార్యదర్శిగా నోముల వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ గా పిడతల రామ్మూర్తి, కోశాధికారిగా యాసా కాంతి కుమారిలు ఎన్నికయ్యారు.అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్స్ కే.శేఖర్ రాజు, కే.రవికుమార్, ఎస్.రామాదేవి, పి.లలిత, ఆర్.పావెల్ సహకరించారు. గెల్చినవారు ఓట్లు వేసిన న్యాయవాదులకు ధన్యవాదాలు తెలిపారు.

24న బీరప్ప దేవాలయం ప్రతిష్ఠ

నవతెలంగాణ-వేంసూరు

కురమల ఆరాధ్య దైవం బీరప్ప ఆలయ ప్రతిష్ఠ కందుకూరులో ఈనెల 20నుండి 24 వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. 24న ప్రతిష్ఠతో పాటు బీరప్ప కళ్యాణం నిర్వహించనున్నారు. నిర్మాణానికి 20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న దేవాలయానికి కందుకూరు నివాసి హెట్రో డ్రగ్స్ అధినేత రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి ఐదు లక్షల గ్రానైట్, హేమ లక్ష్మీనారాయణ స్థల దాత బండి రామచంద్రారెడ్డిని గ్రామస్తులు అభినందించారు.

అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ కామేపల్లి

అనుమతులు లేకుండా చెరువులు, కుంటలలో మట్టి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నీటిపారుదల శాఖ ఏఈ వినోద్ నాయక్ అన్నారు. పక్కా సమాచారం మేరకు మంగళవారం తెల్లవారుజామున కొండాయిగూడెం పెద్ద చెరువు లో అక్రమంగా మట్టి తోలుతున్న జెసిబి రెండు ట్రాక్టర్లను స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు చేసి పట్టుకున్నామని తెలిపారు. సదరు వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేశారని తెలిపారు. రైతులు ఎవరైనా పంట చేలకు, నల్ల మట్టి లేదా పొడి మట్టి అవసరమైతే సంబంధిత గ్రామపంచాయతీ తీర్మాలను తీసుకొని, నీటిపారుదల శాఖ ఈఈకి దరఖాస్తు చేసుకుంటే, పరిశీలించి అనుమతులు మంజూరు చేయడం చేస్తామని ఏఈ తెలిపారు.



నడిరోడ్డుపై డీజిల్ ట్యాంకర్ బోల్తా

- భారీ మొత్తంలో డీజిలంతా రోడ్డుపాలు
- మంటలు చెలరేగకుండా సోప్ లిక్విడ్ స్ప్రే
- సమీప దుకాణాలను ఖాళీ చేయించిన పోలీసులు

నవతెలంగాణ-సత్తుపల్లి

భానుడు భగభగ మండుతున్న వేళ (40డిగ్రీలు) సత్తుపల్లి నడిరోడ్డుపై ఓ డీజిల్ ట్యాంకరు బోల్తాపడి సమీప ప్రాంతంలో ఉన్న ప్రజలు, దుకాణదారులను భయాందోళనలకు గురిచేసింది. ఈ ఘటన సత్తుపల్లిలో మంగళవారం మధ్యాహ్నం 2గంటల సమయంలో జరిగింది. ఖమ్మం వైపు నుంచి అశ్వారావుపేట వైపు డీజిల్‌తో వెళ్తున్న ట్యాంకరు ఒకటి సత్తుపల్లి ఆర్టీసీ బస్‌స్టేషన్ ఇన్‌గేట్ ఎదురుగా అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో ట్యాంకరులో ఉన్న డీజిల్ అంతా రోడ్డుపై వరదలా పారింది. సుమారు అర కిలోమీటరు మేర డీజిల్ ప్రధాన రహదారిపై ప్రవహించింది. సుమారు 40డిగ్రీల ఉష్ణోగ్రతలో భానుడు భగభగ మండుతున్న నేపథ్యంలో డీజిల్ నుంచి మంటలు చెలరేగి ప్రమాదం ముంచుకొస్తోందోనని సమీప ప్రజలు, దుకాణదారులు, ఫాస్‌ఫుడ్ సెంటర్లు, చిరువ్యాపారాల బడ్డీకొట్ల వారంతా తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. సత్తుపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సమీప దుకాణాలను మూయించేశారు. ఫైర్ సిబ్బంది తమ వాహనంతో ఘటనా స్థలానికి చేరుకొని డీజిల్ మండకుండా సోప్ లిక్విడ్‌ను (స్ప్రే) చల్లారు. పోలీసులు క్రేన్‌ను రప్పించి బోల్తాపడిన డీజిల్ ట్యాంకరును లేపించి సాధారణ స్థితి తీసుకురావడంతో సమీప ప్రజలు, దుకాణదారులు ఊపిరి పీల్చుకున్నట్లయింది. వేగంగా వస్తూ బ్రేక్ వేయడం వల్లనే ట్యాంకరులో ఉన్న డీజిల్ అతలాకుతలమై వాహనం అదుపుతప్పి బోల్తాపడి ఉండొచ్చని అనుకుంటున్నారు. డీజిల్, పెట్రోలు, ఇతర ద్రావణాలతో వాహనాలు వెళున్నప్పుడు వాటి పక్కగా వెళ్లొద్దని అంటుంటారు ఇందుకే కాబోలు.

వ్యవసాయ బావుల పరిశీలన

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

మండలంలోని గ్రామాల్లో వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించడంతో తహసీల్దార్ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులతో కలిసి మండలంలోని ఏలువారిగూడెం, బీరోలు, బంధంపల్లి, గ్రామాలలో మంగళవారం పర్యటించి మంచినీటి బావులను పరిశీలించారు. రెండు నెలల పాటు గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా మందస్తు ప్రణాళికలు చేసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. బీరోలు,బంధం పల్లి,ఏలు వారి గూడెం సమీపంలో ఉన్న వ్యవసాయ బోర్లను ఆయన సందర్శించారు. మంచినీటికి ఉపయోగపడే బావులను గుర్తించి వాటి ద్వార తాగునీరు అందించే ప్రయత్నం చేయాలని కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు కే.రాములు, దీప్తి, వెంకట్రావమ్మ అనిల్, గ్రామ పెద్దలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎలక్షన్ నిబంధనల ప్రకారం ప్రింటింగ్ పనులు చేయాలి

నవతెలంగాణ-మధిర

రానున్న పార్లమెంట్ ఎలక్షన్‌లో ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం పార్లమెంటు ఎన్నికల్లో నిలిచిన అభ్యర్థులకు ప్రింటింగ్ పనులు చేయాలని మధిర తహసీల్దార్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన కళ్యాణ మండపం, ప్రింటింగ్ ప్రెస్ యజమానుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రింటింగ్ వేసిన కరపత్రాలు, పోస్టర్లు పై తప్పనిసరిగా ప్రతుల సంఖ్య, ప్రింటింగ్ ప్రెస్ పేరు, సెల్ నెంబరు, ప్రచురనకర్తల పేర్లు ఉండాలని, ప్రింటింగ్ వేసిన అనంతరం వాటిని తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని కోరారు. మధిర పట్టణంలో ఉన్న కల్యాణ మండపాలలో అనుమతి లేకుండా ఎవరు సభలు, సమావేశాలు నిర్వహించకూడదని పేర్కొన్నారు. మే 13 వరకు ఎవరైనా కళ్యాణ మండపముల నందు సభలు, సమావేశాలు నిర్వహించాలనుకుంటే తహసీల్దార్ కార్యాలయంలో అనుమతి తీసుకోవాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రింటింగ్ ప్రెస్ యాజమానులు, కళ్యాణ మండప యజమానులు పాల్గొన్నారు.

జోరుగా మద్యం విక్రయాలు

- పట్టించుకోని అధికారులు
- పేరుకే '1950'.. స్పందన నిల్

నవతెలంగాణ-ముదిగొండ

నాడు మద్యంరహిత గ్రామంగా వెలుగొందిన గ్రామం నేడు, మద్యం విక్రయాల జోరుతో ఆగ్రామం తులతూగుతుంది. గ్రామంలోని కొంతమంది యువకులు యూత్‌గా ఏర్పడి మాగ్రామంలో నాటుసారా, మద్యం సీసాల విక్రయాలు వద్దంటూ యువకులు ఐకమత్యంతో మద్యం మహమ్మారిని ఊర్లో లేకుండా చేశారు. మద్యం బెల్ట్ షాపులను లేకుండా చేసి గ్రామాన్ని మద్యంరహిత పల్లెగా ఆదర్శంగా తీర్చిదిద్దిన గ్రామంపై నవతెలంగాణ కథనం..



మండలంలోని ముత్తారం గ్రామపంచాయతీ శివారు గ్రామాలుగా వనంవారికిష్టాపురం, కోదండరామపురంలు ఉన్నాయి. 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన, నాటి నుండి ముత్తారం గ్రామపంచాయతీలో శివారి గ్రామంగా ఉన్న వనంవారికిష్టాపురంను విడదీసి ఆనాటి తెలంగాణ ప్రభుత్వం నూతన పంచాయతీగా ఏర్పాటు చేసింది. దీంతో ముత్తారం గ్రామపంచాయతీలో శివారి గ్రామంగా కోదండరామపురం మాత్రమే ఉన్నది. ముత్తారం గ్రామపంచాయతీలో 1,100 ఓటర్లు, 1300 జనాభా ఉన్నారు. గ్రామంలో 2011 నుండి 2023 వరకు 12 సంవత్సరాలపాటు గ్రామములో ఏఒక్క బెల్ట్ షాపుగాని, మద్యం విక్రయాలుగాని కొనసాగలేదు. ఆగ్రామ యువ చైతన్య యువజన సంఘం సభ్యులు మద్యం విక్రయాలు వద్దంటూ ఉద్యమించిన తీరు ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన వైనంపై అప్పట్లో మండలంలో చర్చనీయాంశంగా మారింది. 12 సంవత్సరాలపాటు గ్రామంలో కిరాణా షాపులో ఉన్న యూత్ మద్యం నిషేధాన్ని అమలు చేసింది. మద్యనిషేధాన్ని తొలగిస్తూ 2024 జనవరి నుండి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ అండతో మధిర శాసనసభ్యులు, రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అనుంగ అనుచరుడు, ఈ ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలో మద్యం దుకాణాలను ఏర్పాటుచేసి మద్యం విక్రయాలను జోరుగా కొనసాగిస్తున్నారు. ఇదేమిటని అడిగిన గ్రామ యూత్ పై బెల్ట్ షాప్ నిర్వాహకులు మద్యం రగడపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల అండ, పోలీసులు సహకారం, బెల్ట్ షాపు నిర్వాహకులకు ఉండటంతో గ్రామ యువజన సభ్యులు ఆశయము ఆవిరైపోయి, ఏమి చేయలేక మౌనంగా ఉండిపోయారు. గ్రామానికి మంచి చేయాలని చూసిన యూత్‌కి అరదండాలు, మద్యం తాగి, ఊగి తుల్లండిని, బెల్ట్ షాపులను ఏర్పాటు చేసిన వారికి పోలీసులు రాచ మర్యాదలు, చేయూతనివ్వటంపై సర్వత్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి.

గుడి పక్కనే బెల్ట్ షాప్ నిర్వహణ

మద్యం రహిత గ్రామంగా ఉన్న ముత్తారం గ్రామంలో ప్రస్తుతం మద్యం గొలుసుకట్టు దుకాణాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. గ్రామంతోపాటు, కోదండరామపురం కలిపి 5 మద్యం గొలుసుకట్టు దుకాణాలు నిర్వాకులు ఏర్పాటు చేసి క్రయవిక్రయాలు నిర్వహిస్తున్నారు. కాగా గుడి, బడి పక్కన మద్యం బెల్ట్ షాపులు నిర్వహించరాదని నిబంధనల ఉండగా, ఆనిబంధనాలను తుంగలో తొక్కి ముత్తారం గ్రామం, చిన్న భద్రాచలంగా పేరొందిన సీతారామచంద్రస్వామి దేవాలయం ఎదురుగా, పక్కనే మద్యం బెల్ట్ షాపులు నిర్వహించడం విశేషం. సంబంధిత శాఖ అధికారులు ఉదాసీనతగా వ్యవహరించటం, పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. మద్యం అమ్మకాలపై ఆగ్రామ యువత 1950 ఫోన్ చేయగా స్పందన నిల్ అని వాపోయారు. పేరుకే 1950 అని అధికారుల స్పందన మాత్రం శూన్యంగా కనిపిస్తుందని యూత్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం సి విజిల్ వ్యాప్‌ల ఫ్లెక్సీలను గ్రామ గ్రామాన ఏర్పాటు చేసి బోర్డులకె పరిమితం చేశారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలోనే గుడి పక్కన నిర్వహించే మద్యం గొలుసుకట్టు దుకాణాలను తొలగించే నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఆగ్రామ యువజన సంఘం సభ్యులు కోరారు.

మద్యం అమ్మకాలు నిలిపివేయాలి

స్ఫూర్తి యువజన సంఘం గ్రామ అధ్యక్షులు నారపోగు జాని (ముత్తారం)



ముత్తారం గ్రామంలో మద్యం అమ్మకాలు నిలిపివేయాలి. 12 సంవత్సరాల పాటు గ్రామంలో మద్యనిషేధం అమలు చేశాం. 2023 డిసెంబర్ 9న రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అండతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్యం గొలుసుకట్టు దుకాణాలను ఏర్పాటు చేసి మద్యం క్రయవిక్రయాలు నిర్వహిస్తున్నారు. గ్రామంలో మద్యం అమ్మకాలను నిలిపివేయాలని అడిగిన యూత్ సభ్యులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ అధికారులు సహకరిస్తే మద్యనిషేధాన్ని గ్రామంలో అమలు చేసేందుకు కృషి చేస్తాము.

సైనికుల్లా సమరోత్సహంతో పని చేయాలి

- ప్రతీ గుమ్మాన్ని టచ్ చేయాలి
- కార్యకర్తలే రథసారధులు
- అసమర్థ కాంగ్రెస్ ను తరమాలి
- అన్నదమ్ముల్లా సమైక్యంగా పని చేద్దాం
- విస్తృత స్థాయి సమావేశంలో అభ్యర్థి నామా, మాజీ మంత్రి పువ్వాడ, ఎంపీ రవిచంద్ర



నవతెలంగాణ-ఖమ్మం

ప్రతి కార్యకర్త సుశిక్షితులైన సైనికుల్లా ప్రజా క్షేత్రంలో పని చేసి, తన విజయానికి శ్రమించాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఖమ్మంలోని మమత ఆస్పత్రి ప్రాంగణంలో మంగళవారం పార్టీ పట్టణ అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షతన పార్టీ ఖమ్మం నగర ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నామా మాట్లాడుతూ బూత్ స్థాయి, మండల స్థాయి కమిటీలు వేసుకుని, ప్రతి ఇంటికి వెళ్ళి కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించి, చైతన్య పర్చి ఓట్లను సమీకరించాలని పేర్కొన్నారు. ప్రతి గుమ్మాన్ని సందర్శించి, అన్నదమ్ముల్లా పని చేసి తన గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యకర్తలే పార్టీ రథసారధులని, వారి కృషి వల్లనే తమకు పదవులు వచ్చాయని, వారి వల్లనే ఈ స్థాయిలో ఉన్నామన్నారు. కార్యకర్తలపై ఈగ వాలినా సహించేదిలేదన్నారు. అధికారం లేకపోయినా వారికి ఈ అయిదేళ్లు అండగా ఉండి, కష్టకాలంలో ఆదుకుంటానని చెప్పారు. పార్లమెంట్‌లో తెలంగాణ వాణి వినిపించే సత్తా ఒక్క బీఆర్ఎస్ ఎంపీలకు మాత్రమే ఉందని, ఆ రెండు పార్టీల వారు తెలంగాణ ప్రయోజనాలు గురించి పట్టవని, ఏనాడు పార్లమెంట్‌లో తెలంగాణ గురించిన మాట్లాడలేదని, కానీ ఇక్కడకు వచ్చి, ఓట్లు మాత్రం అడుతున్నారని విమర్శించారు. ప్రస్తుత సమయంలో తెలంగాణ గొంతుకలెక్క మాట్లాడేందుకు బీఆర్ఎస్ ఎంపీలను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త పైనా ఉందని చెప్పారు.

మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ కార్యకర్తలు ఇక నిశ్శబ్దాన్ని వీడి ప్రజాక్షేత్రంలోకి దూకి, నామ విజయం కోసం పని చేయాలన్నారు. కొందరు స్వార్ధంతో పార్టీని వీడిపోయినా నామా నాగేశ్వరరావు కష్టకాలంలో కేసీఆర్‌కు అండగా ఉండి, తనను నమ్ముకున్న ప్రజలతోనే ఉన్నారని, ఆయన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించి, కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. ప్రతి ఒక్కరూ గ్రామాల్లో ఎక్కడి వారు అక్కడ ఉవ్వెత్తున కదలి, నామాకు విజయాన్ని చేకూర్చాలన్నారు.

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ కేసీఆర్‌ను దూరం చేసుకున్నందుకు ప్రజలు బాధపడుతూ కసిగా ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. కేసులకు భయపడే ప్రసక్తేలేదని, అందరం కలిసి సమైఖ్యంగా, సంఘటితంగా పని చేసి, నామాను గతానికి మించిన మెజార్టీతో గెలిపించుకుందామని స్పష్టం చేశారు. నామా గెలిస్తే కేసీఆర్ సంతోషపడతారని, మనకు మంచి గౌరవం దక్కుతుందన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ గళాన్ని వినిపించి, తెలంగాణ ప్రయోజనాలు కాపాడిన నామా గెలుపు కోసం అందరం సర్వశక్తుల పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పువ్వాడ అజయ్‌కుమార్ నేతృత్వంలో నామా, వద్దిరాజులను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ మాజీ చైర్మెన్ కూరాకుల నాగభూషణం, మాజీ ఏఎంసీ చైర్మెన్ ఆర్జేసీ కృష్ణ, సుడా మాజీ చైర్మెన్ బచ్చు విజయకుమార్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మెన్ ఖమర్, పార్టీ జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్, మోతారపు సుధాకర్, పార్టీ రఘునాధపాలెం మండల అధ్యక్షులు వీరూ నాయక్, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, వలరాజు, రుద్రగాని శ్రీదేవి, జ్యోతిరెడ్డి, గాదె అమృత, ప్రసన్న, నాగండ్ల జ్యోతి, డోలే లక్ష్మి, సరిపూడి సతీష్, రుద్ర ప్రదీప్, తోట ఉమారాణి, జశ్వంత్, రవి, మాటేటి అరుణ, ధనాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నాకు న్యాయం చేయండి

- విలేకరుల సమావేశంలో
- బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ వలి

నవతెలంగాణ ఖమ్మం

నాకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ వలి కోరారు. మంగళవారం ఖమ్మంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ డిప్యూటీ మేయర్ భర్త బెదిరింపుల పాల్పడుతున్నాడని ఆరోపించారు. తాను ప్రభుత్వ అనుమతులతో టెండర్ ప్రకారం మున్సిపాలిటీ పరిధిలో 2023లో లీగల్ గానే షాపు పొందితే ఆనాడు బీఆర్ఎస్ పార్టీలో కొనసాగిన డిప్యూటీ మేయర్ భర్త నేడు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ, తనపై అక్కస్సుతో నాకు వచ్చిన మున్సిపల్ షాపును కావాలనే దురుద్దేశంతో కక్ష్యపూరితంగా క్యాన్సిల్ చేయించి, నన్ను బెదిరిస్తూ , తనను వచ్చి కలవాలని, కలవకపోతే మరోలా ఉంటుంది ఫోన్లో బెదిరింపులకు పాల్పడుతూ, నాపై దూషపదజాలాలు వాడిన ఖమ్మం డిప్యూటీ మేయర్ భర్తపై చర్యలు తీసుకోవాలని కోరారు. తాను వాణిజ్య సముదాయాల భవనాలకు సైన్బోర్డ్స్, స్టీల్ లెటర్స్ వృత్తిని ఎంచుకుని జీవనం కొనసాగిస్తున్నానని, ఈ నేపథ్యంలో ఆనాటి బీఆర్ఎస్ పార్టీ హయాంలో 2023లో మున్సిపాలిటీ పరిధిలో గల షాపును టెండర్ల ప్రకారం తాను అధికారికంగా, లీగల్గా షాపును పొందానని, అయితే నాపై కక్ష్యపూరితంగా అక్కస్సుతో, ప్రస్తుత ఖమ్మం డిప్యూటీ మేయర్ భర్త నాకు షాపు దక్కకుండా చేసేందుకు కుటీల ప్రయత్నాలు చేస్తున్నాడని ఆరోపించారు. తాను అధికారికంగా పొందిన షాపుపై తన అధికార పార్టీ జులుంను నాపై ప్రదర్శిస్తూ తనను కలవాలని, తన డివిజన్లో షాపు వచ్చినందుకు ఆయనను ప్రదక్షిణలు చేసుకోవాలని, కలవకపోతే, ఆయనను అయ్యా, అప్ప అని బ్రతిమిలాడుకోకపోతేనీ అంతు చూస్తానని ఫోన్‌లో తనను బెదిరించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న అందరూ ఈ నాయకుడులా లేరని, సామాజిక వర్గం అయినప్పటికీ కక్ష్యపూరిత ధోరణి తమపై వ్యవహరిస్తున్నందుకు బాధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను అనధికారికంగా మున్సిపాలిటీ పరిధిలో షాపును పొందితే డిప్యూటీ మేయర్ భర్త నాపై ఎలాంటి చర్యలు తీసుకున్నా, నేను సిద్ధంగా ఉన్నానని, అయినా కూడా భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధికారులు సూచించిన విధంగా నడుచుకోవాలా ? లేదా ? వీరు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న రాజ్యాంగ ప్రకారంగా నడవాలా ? అనేది సందేహంగా మారిందని, ప్రభుత్వపరంగా, లీగల్ గా వచ్చిన నా షాపు నాకు దక్కకుండా కుట్రపన్నుతున్న డిప్యూటీ మేయర్ భర్త బెదిరింపుల నుండి నన్ను కాపాడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో చరణ్ , శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



గోవిందాపురం ఎల్ విద్యార్థిని 'రావూరి సాయి అలేఖ్య' ఐపీఎస్‌గా ఎంపిక

- పట్టువదలని విక్రమార్కుడిలా సాధన
- గ్రామస్తులలో ఆనందం
- తండ్రి ప్రకాష్‌రావు మధిర టౌన్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు



నవతెలంగాణ-బోనకల్

పట్టుదల కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చునని ఓ విద్యార్థిని సాధించి చూపించింది. మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన రావూరి ప్రకాష్‌రావు, పద్మశ్రీ దంపతుల ఏకైక కుమార్తె సాయి అలేఖ్య. సాయి అలేఖ్య ఐపీఎస్‌గా ఎంపికై యువతకు ఆదర్శంగా నిలిచింది. యూపీఎస్ సివిల్స్ ఫలితాలను మంగళవారం విడుదల చేశారు. ఈ ఫలితాలలో సాయి అలేఖ్య ఆల్ ఇండియా స్థాయిలో 938 వ స్థానం సాధించి శభాష్ అనిపించుకుంది. సాయి అలేఖ్య ఖమ్మంలోనే త్రివేణి పాఠశాలలో ఒకటి నుంచి 10వ తరగతి వరకు చదివింది. ఇంటర్ విజయవాడలోని శ్రీ చైతన్య కాలేజీలో, డిగ్రీని శ్రీ చైతన్య హైదరాబాదులో, ఎంఎ రూరల్ డెవలప్మెంట్‌ను ఉత్తర ప్రదేశ్‌లోని బెనారస్ హిందూ యూనివర్సిటీ నందు పూర్తిచేసింది. ఇందులో సాయి అలేఖ్య గోల్డ్ మెడల్ సాధించింది. తల్లిదండ్రుల, కుటుంబం ప్రోత్సాహంతో తాను ఐపీఎస్ సాధించాలనే పట్టుదలతో చిన్నతనం నుంచే అన్ని తరగతులలో అగ్ర భాగాన నిలుస్తూ వచ్చింది. ఐఎఎస్ సీఎస్‌బీ హైదరాబాద్‌లో కోచింగ్‌కు వెళ్ళింది. పట్టువదలని విక్రమార్కుడిలా ఐపీఎస్ సాధించాలని పట్టుదలను వదలకుండా మూడుసార్లు ప్రిలిమినరీ పరీక్షలలో రాలేకపోయింది. కానీ నాలుగో సారీ ప్రిలిమినరీ పరీక్షలలో రాణించింది. కానీ మెయిన్ పరీక్షలో రాలేకపోయింది. అయినా తన పట్టుదలను వదలలేదు. 5వ సారి పరీక్షలు రాసింది. ఈ పరీక్షలలో అన్ని విభాగాలలోను అత్యుత్తమ ఫలితాలను సాధించింది. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో 1105 ఐఎఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి పోస్టుల భర్తీకి గతేడాది మే 28న ప్రిలిమ్స్ నిర్వహించారు. ప్రిలిమినరీ పరీక్షను క్లియర్ చేసిన వారికి సెప్టెంబర్ 15, 16, 17, 23, 24 తేదీల్లో రెండు షిఫ్టుల్లో మెయిన్స్ పరీక్ష నిర్వహించారు. డిసెంబర్ 8న మెయిన్స్ ఫలితాలు విడుదల చేశారు. మెయిన్స్‌లో సత్తా చాటిన వారికి జనవరి 2, ఏప్రిల్ 9 మధ్య వివిధ దశల్లో వ్యక్తిగత ఇంటర్వ్యూలు నిర్వహించి తాజాగా తుది ఫలితాలు ప్రకటించారు. ఈ ఫలితాలలో ఆల్ ఇడియా స్థాయిలో సాయి అలేఖ్య 938 ర్యాంకును సాధించింది. కూతురు ఆల్ ఇండియా స్థాయిలో తన ఆశయం మేరకు ఐపిఎస్ లో 938 వ ర్యాంకు సాధించడం పట్ల తల్లిదండ్రులు ప్రకాష్ రావు, పద్మశ్రీ ఆనందం వ్యక్తం చేశారు. తన కూతురుని ఐపీఎస్ గా చూడాలనే లక్ష్యం నెరవేరిందని ప్రకాష్ రావు తన సంతృప్తినే ఆనందాన్ని రక్తం చేశారు.



పేద ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం

సాయి అలేఖ్య

రావూరి కుటుంబం లక్ష్యం, తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఐపీఎస్ సాధించాను. తన జీవిత ఆశయం కూడా ఐపీఎస్ సాధించడమేనని తెలిపింది. తన తాతయ్య రావూరి వెంకటరామయ్య వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు. మా కుటుంబం లక్ష్యం, ఆశయం మేరకు పేదలకు సేవ చేయడమే తన లక్ష్యమన్నారు. గోవిందాపురం ఎల్ గ్రామం నుంచి ఐపీఎస్‌గా ఎంపిక కావడ పట్ల తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.

అందరూ చదవాలి-అందరూ ఎదగాలి

తండ్రి రావూరి ప్రకాష్‌రావు

అందరూ చదవాలి - అందరూ ఎదగాలి అనే తన తండ్రి రావూరి వెంకటరామయ్య లక్ష్యం మేరకు తన కూతురు సాయి అలేఖ్యను ఉన్నత స్థాయిలో చూడాలని లక్ష్యంతో పట్టుదలతో చదివించాను. తన కూతురికి తన తండ్రి వెంకటరామయ్య స్ఫూర్తి అన్నారు. తన తండ్రి ఆశయాల సాధన కోసం తాను పనిచేస్తున్నానని, తన ఏకైక కూతురు సాయి అలేఖ్య కూడా పని చేయాలని లక్ష్యంతోటే ప్రోత్సహించానన్నారు. ఒక్కరు హద్దు -ఇంటికి ముద్దు అనే నినాదంతో తాను ఒకే ఒక కూతురితో ఆగిపోయానని చెప్పారు. ఎక్కువమంది పిల్లలు ఉండటం వలన కుటుంబానికే కాక దేశానికి కూడా భారం అవుతుందని, ఆ ఉద్దేశంతోనే ఒక్కరితోటే తాను ఆగిపోయినట్లు తెలిపాడు. ఐపీఎస్ గా ఎంపికైన సాయి అలేఖ్యకు మధిర సీఐ మధు, మధిర టౌన్ ఎస్ఐ సంధ్య పలువురు పోలీసులు అభినందనలు తెలిపారు.

సీతారాముల కల్యాణానికి సర్వం సిద్ధం

నవతెలంగాణ-తల్లాడ

మండలంలో సీతారాముల కళ్యాణం ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. బుధవారం సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని, మండలంలోని అన్ని గ్రామాలలో చలువ పందిళ్లు వేసి, తాగునీరు, ప్రసాదం ఏర్పాట్లు చేశారు. దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. బుధవారం సీతారామచంద్ర స్వామి వారి కల్యాణం కన్నుల పండుగగా నిర్వహించనున్నారు.



కొమరం భీం కాలనీలో మంచినీటి సమస్య పరిష్కారించాలి

- ఎమ్మెల్యే కూనంనేనికి సీపీఐ(ఎం) వినతి

నవతెలంగాణ-కొత్తగూడెం

చుంచుపల్లి మండంలోని కొమరం భీం కాలనీలో మంచినీటి సమస్య పరిష్కారించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య కోరారు. మంగళవారం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనేక ఏండ్లుగా గుడిసెలు వేసుకుని జీవిస్తున్న వారికి మంచినీటి సమస్య ఉందని, వేసవి కాలం కావడంతో మరింత ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధికారులతో మాట్లాడారు. నిరుపేదలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, కొమరం భీం కాలనీ వాసులు బాలు, జబ్బ సంధ్యారాణి, నాగదుర్గ, రాములు, కొమరం వెంకటేష్, రాము, జానకి దేవి, రఘు తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన పోరాటాలకు సీపీఐ(ఎం) మద్దతు

- జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ

నవతెలంగాణ-దుమ్ముగూడెం

ప్రజాక్షేత్రంలో విలువలతో కూడిన ప్రజా పోరాటాలకు సీపీఐ(ఎం) మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ పార్టీ మారిన నాయకుల పట్ల సీపీఐ (ఎం) పార్టీ వైఖరికి భిన్నంగా గతంలో నేను ఇచ్చిన పత్రికా ప్రకటన పట్ల తాను మదన పడుతున్నట్టు ఆయన తెలిపారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం పార్టీలు మారుతున్నాను అని చెబుతున్న ఆయా పార్టీల, నాయకులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రానున్న కాలంలో దుమ్ముగూడెం మండలంలో ప్రగల్లపల్లి ఎత్తిపోతల పథకానికి నిధులు సాధించటంతో పాటు నియోజకవర్గ అభివృద్ధి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ (ఎం) పార్టీ అలుపు ఎరుగని పోరాటాలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్సీలు భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎన్ని నిధులు భద్రాచలానికి తీసుకొచ్చారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ఇక్కడ ఎమ్మెల్యేలుగా గెలుపొందిన కుంజా బొజ్జి, ముర్ల ఎర్రయ్య రెడ్డి, సున్నం రాజయ్యలు ఏ అధికార పార్టీలో ఉండి భద్రాచలం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారో పార్టీలు మారుతున్న నాయకులు తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. తాము విలువలతో కూడిన రాజకీయాలకు మాత్రమే చేస్తామని ఆయన తెలిపారు.

యార్లగడ్డను పరామర్శించిన ఎమ్మెల్యే జారే

నవతెలంగాణ-దమ్మపేట



సీపీఐ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆరోగ్య పరిస్థితి తెలుసుకుందామని మంగళవారం మండల కేంద్రంలోని యార్లగడ్డ భాస్కరరావు ఇంటికి శాసనసభ్యులు జారే ఆదినారాయణ వచ్చి యార్లగడ్డ భాస్కరరావు ఆరోగ్య పరిస్థితిని క్షుణ్ణంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. తాను చేయి దగ్గ సహాయమేమైనా ఉంటే మొహమాటం లేకుండా అడగాలని తప్పకుండా తాను సహకరిస్తానని ఎమ్మెల్యే భాస్కరరావుకు భరోసా కల్పించారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన నాయకులు యార్లగడ్డ భాస్కరరావుని పరామర్శించారు. పరామర్శించిన వారిలో దమ్మపేట జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ నాయకులు అత్తులూరి వెంకట రామారావు, కేదాసి వెంకట సత్యనారాయణ గౌడ్, చామర్తి గోపీశాస్త్రి, మాజీ ఉపసర్పంచ్ కక్కిరాల రమేష్, పగడాల రాంబాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, ఎస్‌డి సలీమ్, గన్నెన రామకృష్ణ, దొడ్డా ప్రసాద్, మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు గాజుబోయిన ఏసుబాబు, పలువురు పాత్రికేయులు యార్లగడ్డను పరామర్శించిన వారిలో ఉన్నారు.

మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

- జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత

నవతెలంగాణ-బూర్గంపాడు



మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలకు, అనుబంధ సంఘాల ప్రతినిధులకు, అభిమానులకు జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత మంగళవారం శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. దేశవ్యాప్తంగా జరిగే పండుగ శ్రీరామనవమి అని, కుటుంబాలు శోభాయమానంతో కళకళ లాడుతూ కనిపించాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. లోకకల్యాణం కోసం భగవంతుడు శ్రీరాముడి రూపంలో మానవజన్మ పొందారని, యావత్ మానవాళికి శ్రీరాముని జీవితం ఆదర్శ ప్రాయమన్నారు. సీతారాముల పవిత్ర కల్యాణం లోకకల్యాణాన్ని భద్రాచలంలో అంగరంగ వైభవంగా ప్రతి ఏడాది జరగడం సంతోషకరమన్నారు.

సీఎస్‌కు కలెక్టర్ ఘన స్వాగతం

నవతెలంగాణ-బూర్గంపాడు



శ్రీరామనవమి పురస్కరించుకొని భద్రాచలం వెళ్లేందుకు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారిని సారపాకలోని ఐటీసీ గెస్ట్ హౌస్‌లో కలెక్టర్ ప్రియాంక అల పూలమొక్కను అందించి ఘన స్వాగతం పలికారు. ఆమెతో పాటు సమాచార, దేవా దాయశాఖ కమిషనర్ హనుమంతరావు, ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్, ఎస్పీ బి.రోహిత్ రాజులు స్వాగతం పలికారు. అనంతరం ఆమె పోలీసు గౌరవవందనం స్వీకరించి భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయానికి బయలు దేరి వెళ్లారు.

జానకి రామయ్య లగ్గానికి జగమంతా సిద్ధం

- కల్యాణాన్ని తిలకించేందుకు తరలివస్తున్న యాత్రికులు
- సర్కార్ తరపున పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎస్ శాంతకుమారి
- పోలీస్ వలయంలో భద్రాచలం





నవతెలంగాణ-భద్రాచలం రూరల్

సీతారాముల పరిణయ వేడుకకు సర్వం సిద్ధమైంది. సుప్రసిద్ధ ప్రసిద్ధిగాంచిన దివ్య క్షేత్రం భద్రాచలం రామయ్య కల్యాణానికి సర్వంగ సుందరంగా ముస్తాబయింది. ఆధ్యాత్మికత ఉట్టిపడేలాగా అలంకరణలతో అఖిలాండ బ్రహ్మాండ నాయకుడి వివాహ వేడుకలకు ఆకాశమంత పందిళ్లతో వివాహానికి వచ్చే అతిథులకు ఆటంకాలు కలగకుండా ఉండే విధంగా సౌకర్యాలను కల్పిస్తూ దేవాదాయ శాఖ, రెవెన్యూ, పంచాయతీ, పోలీస్ శాఖల సంయుక్తంగా ఉత్సవాలకు సర్వం సిద్ధం చేశాయి. ఉదయం 10 గంటలనుండి ప్రారంభమయ్యే కల్యాణ తంతు మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నంలో అపురూప మిధుల ప్రాగ్నములో జరిగే కల్యాణ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను, తలంబ్రాలను సీఎస్ శాంతకుమారి ఇవ్వనున్నారు. ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి తీసుకురావలసిన పట్టు వస్త్రాలను ఈసారి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతకుమారి ప్రభుత్వం తరపున అందివ్వనున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఇప్పటికే దేవాదాయ శాఖ, రెవెన్యూ శాఖ, పంచాయతీ శాఖ సంయుక్తంగా అన్ని ఏర్పాట్లు చేయగా వాహనాలకు పార్కింగ్ను కాలేజీ గ్రౌండ్‌తో పాటు కరకట్ట పక్కన ఉన్నటువంటి కాళీ మైదానం, కూనవరం రోడ్డు, సిఆర్పి క్యాంప్ కాళీ మైదానాని వినియోగిస్తున్నారు. అడుగడుగున సమాచారాన్ని అందించేందుకు సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు వేసవి నేపథ్యంలో పదుల సంఖ్యలో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. అత్యవసర వైద్య పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అత్యవసరంగా మందులను అందుబాటులో ఉంచారు. స్వామివారి తలంబ్రాలు ప్రసాదాలు అందరికీ అందే విధంగా ప్రధాన కూడలి వద్ద ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి యాత్రికులకు అందించేందుకు దేవాదాయ శాఖ కృషి చేస్తుంది. వేలాదిమంది తరలి వచ్చే కల్యాణ మహోత్సవానికి శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు నేతృత్వంలో వందల సంఖ్యలో పోలీసు బలగాల పహారాలో భద్రాచలం పోలీస్ వలయంలోకి వెళ్ళింది. నవమి ఏర్పాట్లను ఎప్పటికప్పుడు కలెక్టర్ ప్రియాంక అలా, దేవాదాయ కమిషనర్ హనుమంతరావుతో పాటు ఐటీడీపీ పీఓ ఇతర ఉన్నత అధికారులు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్ర నలుమూలల నుండి ఇప్పటికే పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుండగా మిధున స్టేడియం చుట్టుపక్కల ప్రాంతాలలో వేసిన చలవ పందిర్లతో యాత్రికులు సేద తీరేందుకు ఆలయ అధికారుల అవకాశాన్ని కల్పించారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన దివ్య క్షేత్రమైన భద్రాచలం చరిత్రలోనే అత్యంత ప్రాముఖ్యత గల సీతారాముల కళ్యాణ మహోత్సవానికి సేవలు అందించేందుకు పలు స్వచ్ఛంద సంస్థలు సిద్ధమయ్యాయి. ప్రధానంగా యాత్రికులకు అన్నదానాలు, అల్పాహార దానాలతో, పాటు మజ్జిగ, పానకం, మంచినీళ్ల అందించేందుకు పలు స్వచ్ఛంద సంస్థల వారు ముందుకు వచ్చి ఇప్పటికే కావలసిన ఏర్పాట్లు చేసుకున్నారు. మరొక కొన్ని ఘడియల్లోనే ప్రారంభం కానున్న సీతారాముల కల్యాణ వేడుకలకు భద్రాద్రి సిద్ధమైంది.



ధన్యజీవి బరపటి సీతారాములు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని

నవతెలంగాణ-పాల్వంచ

పాల్వంచ పరిసర ప్రాంత గిరిజన, రైతుకూలి సమస్యలపై నిరంతరం అలుపెరగని పోరాటం చేసిన ధన్యజీవి బరపటి అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. అమరజీవి కామ్రేడ్ బరపటి సీతాతరాములు 16 వర్ధంతి పార్టీ పాల్వంచ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కమిటీ సభ్యురాల కె.సత్య అధ్యక్షతన నిర్వహించారు. జరిగిన ఈ సభలో పోతినేని మాట్లాడుతూ..పార్టీ నిర్మాణం పట్ల, పోరాటాల పట్ల పూర్తి అవగాహనతో పనిచేసేవారని కొనియాడారు. అలాంటి నిర్మాణ దక్షుడిని కోల్పోవడం పార్టీకి తీరని నష్టం అని ఇప్పటి మతోన్మాద, దేశద్రోహులు అధికారంలో ఉన్న సమయంలో బరపటి ఆశయాలకు అనుగుణంగా పనిచేయడమే ఆయానికిచ్చే నిజమైన నివాళి అని ఆయన పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, పార్టీ పట్టణ కార్యదర్శి దొడ్డా రవికుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.జ్యోతి, ఎం.వి నర్సారెడ్డి, పుల్లయ్య, బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, శ్రీను, ఎం.వి అప్పారావు, పట్టణ కమిటీ సభ్యులు సత్యవాణి, తులసిరామ్ నిరంజన్, కాంతి, రహీం, సీనియర్ నాయకులు శేషయ్య, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటులో డ్రైవర్ మృతి

నవతెలంగాణ-ఇల్లందు

ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, జీఎం కార్యాలయం జీఎం అద్దె వాహన కన్వీనియన్స్ వెహికల్ డ్రైవర్ కంప ప్రసాద్ (30) మంగళవారం గుండెపోటుతో కొత్తగూడెం హాస్పటల్లో మృతి చెందారు. ఈ సందర్భంగా ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు అనుబంధ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి మృతుడికి జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి బంధుమిత్రులకు తమ సంతాపాన్ని ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. అందరితో కలుపుగోలుగా ఉండేవాడిని డ్యూటీలో క్రమశిక్షణగా వాహనం నడిపే వాడని అలాంటి ప్రసాద్ కస్మాత్తుగా చనిపోవడం బాధాకరమని అన్నారు.

ఫాం ఆయిల్ రైతుల ఆదాయం రెట్టింపు చేయడమే ఆయిల్ ఫెడ్ ఆశయం

- ఎండీ అశోక్ రెడ్డి

నవతెలంగాణ-అశ్వారావుపేట



ఉద్యాన రైతుల ఆదాయం రెండింతలు కాదు మూడింతలు రెట్టింపు లక్ష్యంతో ప్రత్యేక ప్రణాళిక అమలు చేయనున్నట్టు ఆయిల్ఫెడ్ ఎండీ, ఉద్యాన శాఖ డైరెక్టర్ కే.అశోక్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయిల్ ఫాం సాగు ప్రాజెక్టు విజయవంతంగా సాగుతుందని చెప్పారు. ఆయిల్ ఫెడ్ ఎండీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటి సారిగా అశ్వారావుపేట వచ్చిన ఆయన నియోజక వర్గంలోని దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో గల సంస్థ పరిశ్రమలను, ఆయిల్ ఫాం క్షేత్రాలను విస్తృతంగా పర్యటించారు. మంగళవారం ఉదయమే డివిజనల్ కార్యాలయం, కేంద్రీయ ఆయిల్ ఫాం నర్సరీలను పరిశీలించిన ఆయన ముందుగా డివిజనల్ కార్యాలయంలో పరిపాలనా పరం అయిన అంశాలను, సంస్థ వ్యవహారాలను శాప్‌లో నమోదు చేసే ప్రక్రియను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే క్షేత్ర స్థాయి సిబ్బంది పనితనంను ఆరా తీసారు. అనంతరం స్థానిక పామాయిల్ ఫ్యాక్టరీలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయిల్ ఫాం రైతుల అభివృద్ధి, సంక్షేమం, అనుబంధ రంగాల పురోగతికి అధిక ప్రాధాన్యతనివ్వనున్నట్టు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం పట్ల రైతులతో పాటు ఉద్యోగులు ఎక్కువ ఆశక్తి చూపుతున్నారని, అందుకే వ్యవసాయ భూముల ధరలు భారీగా పెరిగాయని చెప్పారు. పెరుగుతున్న సాగు విస్తరణకు అనుగుణంగా ఫ్యాక్టరీల నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సరైన సౌకర్యాలు లేకనే రైతు కుటుంబాలు పట్టణాలకు వలస వెళుతున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకుని పల్లెల్లోనూ ఉద్యాన సాగుకు అవసరమైన ఆధునిక సాంకేతిక పరికరాలను అందుబాటులో ఉంచటానికి దృష్టి సాధిస్తున్నాం అని చెప్పారు. కేవలం ఉమ్మడి ఖమ్మం జిల్లా మినహా ఇతర జిల్లాల్లో ఆయిల్ ఫాం సాగుపై రైతులకు కనీస అవగాహన లేక విస్తరణ లక్ష్యం మందకొడిగా సాగుతుందని, అయితే ఫాం ఆయిల్ సాగు, ప్రభుత్వ రాయితీలు, దీర్ఘకాలిక నికర ఆదాయం వంటి అంశాలను ఆయిల్ ఫెడ్ పరిధిలోని జిల్లాల్లో రైతులకు వివరించి విస్తరణ లక్ష్యాన్ని అధిగమించ గలమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే ఉద్యాన శాఖలో 90 పోస్టులను భర్తీ చేయనున్నామని, దీని ద్వారా ఉద్యోగుల కొరత కూడా తీరుతుందని చెప్పారు.



క్షేత్ర స్థాయి పరిశీలన...

మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎండీ అశోక్ రెడ్డి పామాయిల్ మొక్కల పెంపకం, ఫ్యాక్టరీలో గెలలు క్రష్షింగ్, ఆయిల్ రివకరి, ఉప ఉత్పత్తులు, కొత్త ఫ్యాక్టరీ నిర్మాణాలను క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేశారు. ముందుగా నారంవారిగూడెంలోని ఆయిల్ఫెడ్ నర్సరీలో మొక్కల పెంపకం, నిర్వహణ, పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుండి ఫ్యాక్టరీకి చేరుకున్నారు. కొత్త ఫ్యాక్టరీ నిర్మాణ పనులను తనిఖీ చేశారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ఫ్యాక్టరీలో గెలలు క్రసింగ్, ఆయిల్ రికవరీ, క్రూడాయిల్ నిల్వ, క్రిసింగ్ ద్వారా వచ్చే ఉప ఉత్పత్తులు, రైతులను ఎలా ఉపయోగ పడుతున్నాయో ఆరా తీశారు. అక్కడ నుండి అశ్వారావుపేట మండలం, గంగారంలోని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు చెందిన పామాయిల్ తోటను సందర్శించారు. అంతర పంటగా సాగులో ఉన్న కోకో, దమ్మపేట మండలం అల్లి పల్లిలో వక్క సాగును పరిశీలించారు. వారి దిగుబడులు, రైతుల ఆదాయంపై వివరాలు సేకరించారు. ఉద్యాన రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అదికారులు అంతా సమిష్టిగా పని చేయాలని సూచించారు. ఆయన వెంట ఆయిల్ ఫెడ్ జనరల్ మేనేజర్ టి.సుధాకర్ రెడ్డి, పీఅండ్‌పీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల డివిజనల్ ఆధికారులు ఆకుల బాలక్రిష్ణ, భారతి, ఉద్యాన అధికారులు రమణ, సూర్యనారాయణ, అశ్వారావుపేట, అప్పారావు పేట పరిశ్రమల మేనేజర్‌లు నాగబాబు, కళ్యాన్ గౌడ్‌లు ఉన్నారు.

ఆదివాసీ గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

- గుత్తి కోయల గ్రామాల సందర్శనలో జిల్లా ప్రత్యేక అధికారి సురేందర్ మోహన్

నవతెలంగాణ-కొత్తగూడెం

గిరిజన, ఆదివాసీ గ్రామాల్లో వేసవి నీటి ఎద్దడి లేకుండా చూడాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రత్యేక అధికారి, సీనియర్ ఐఎఎస్ అధికారి, సురేందర్ మోహన్ అన్నారు. మంగళవారం ఆయన చుంచుపల్లి మండలాల్లోని పలు ఆదివాసీ గ్రామాలను ఆయన సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు ఈ సంవత్సరం వేసవిలో అధిక ఉష్ణోగ్రత ఉన్నందున తాగునీటి సమస్య వచ్చే అవకాశం ఉందని ముందస్తు సమాచారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాకు ప్రత్యేక అధికారులను నియమించిందని చెప్పారు. ఆయన చుంచుపల్లి మండలంలోని పెనగడప గ్రామ పంచాయతీలోని గుత్తి కోయ ఆవాస గ్రామైన జగ్గారం గ్రామాన్ని సందర్శించారు. పెనగడప గ్రామ పంచాయతీ పరిధిలోని జగ్గారం, గడ్డిగుప్ప, పాలవాగు, మద్రిగూడెం గ్రామాలను సందర్శించారు. ఇటీవల కలెక్టర్ ప్రియాంక అల చొరవతో ఏర్పాటు చేసినటువంటి చేతిపంపులను పరిశీలించారు. జగ్గారం గ్రామంలో గ్రామస్తుల వారి సమస్యలను, ఈ చేతి పంపులు వేయకముందు తాగునీరు ఏ విధంగా తెచ్చుకునేవారు అని నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఐకేపీ, విభాగం ఈజీఎస్ విభాగం, ఏఎన్ఎం, ఆశాలు, అంగన్వాడీ, విద్యాశాఖ, ఫారెస్ట్ అధికారులు ఏ విధంగా ఈ ఆవాస గ్రామాలకు అందిస్తున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులను కూడా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులకు గ్రామస్తులకు సమన్వయంతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన చేతిపంపులు పరిశీలించినారు. గ్రామంలో స్వచ్ఛంద సేవా సంస్థతో నిర్వహించబడుతున్న చిన్నపిల్లల స్కూలు, అంగన్వాడి స్కూల్‌లను పరిశీలించారు. విద్యార్థులు, టీచర్లతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు నేర్చుకున్నటువంటి విద్యను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) విద్య చందన, తహసీల్దార్ పానెం కృష్ణ, ఎంపీడీవో విడివి.అశోక్ కుమార్, ఎంపీఓ గుంటి సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సాయిబాబు, మిషన్ భగీరథ ఏఇ వసంత, ఈజీఎస్ ఏపీవో రఘుపతి, ఏపీఎం ఐకేపీ రామ కృష్ణ, ఫారెస్ట్ అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శి డి.హనుమంతు, ఏఎన్ఎంలు ఆశాలు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల సందర్శన....

జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర మోహన్ రుద్రంపూర్‌లోని హై స్కూల్‌ను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులతోటి, స్థానిక కమిటీ సభ్యులు, స్కూల్ హెడ్ మాస్టర్, టీచర్స్ విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. తర్వాత పాఠశాల పంచాయతీ ఆవరణలో పారిశుద్ధ్య పరిస్థితిని పరిశీలించారు. పాఠశాల ఆవరణలో పాఠశాల బయట పరిస్థితులను, పాఠశాలలో గల భోజనశాలను వంటగదిని, మూత్రశాలలను మరుగుదొడ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాలల నిర్వహణ సంతృప్తి చెందినట్టు తెలిపారు.





ఉపాధి పనులను పరిశీలించిన జిల్లా ప్రత్యేక అధికారి

- ఈజీఎస్ కూలీలకు ఇబ్బందులు లేకుండా చూడాలి
- జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్

నవతెలంగాణ-లక్ష్మీదేవిపల్లి

ఉపాధి కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి, సీనియర్ ఐఏఎస్ అధికారి సురేంద్ర మోహన్ అన్నారు. మంగళవారం లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమళ్ల గ్రామ పంచాయతీలో ఆయన పర్యటించారు. క్రాంతి నగర్ హాబిటేషన్‌లో ఎన్ఆర్ఇజీఎస్ (ఉపాధి పనులు) వంద రోజుల పని ప్రదేశాన్ని సందర్శించి, పంచాయతీ కల్పిస్తున్న సదుపాయాలు తాగునీరు, షేడ్ నెట్, ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకేట్స్ పరిశీలించారు. రోజు కూలి ఎంత వస్తుందని కూలీలను అడిగి తెలుసుకున్నారు. రూ.300లు వచ్చేలా పని చేయాలని కోరారు. వేసవి కాలంలో తాగు నీటి ఎద్దడి ఏర్పడకుండా క్రాంతి నగర్‌లో ఒక రోజు ముందు వేసిన హ్యాండ్ బోర్‌ని పరిశీలించి అధికారులని అభినందించారు. అనంతరం ప్రజలతో, హెల్త్ డిపార్ట్‌మెంట్, వెలుగు, డ్వాక్రా వాళ్ళతో మాట్లాడారు. వారికి అందుతున్న సౌకర్యాలు, 30 మంది చిన్న పిల్లలు ఉన్నందున అంగన్వాడీ స్కూల్ లేనందున ప్రత్యేకంగా ఏర్పాటు చేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చలపతి రావు, ఎంపీఓ శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ వెంకటస్వామి, పంచాయతీ సెక్రటరీ వంశీ కృష్ణ, ఇజీఎస్ సిబ్బంది, హెల్త్ సిబ్బంది, ఏపిఎం, గ్రిడ్ ఏఈ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సదరం క్యాంపుని సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-చంద్రుగొండ

ఏప్రిల్, మే నెలలో నిర్వహించే సదరన్ క్యాంపులను శారీరక బుద్ధి మాంద్యం, దృష్టి, వినికిడి లోపం ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని ఇందిరా క్రాంతి పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ సంతోష్ కుమార్ తెలిపారు. మీసేవ సెంటర్కు వెళ్లి సదరం స్లాట్ బుక్కు చేసుకోవాలని తెలిపారు. శారీరక బుద్ధి మాంద్యం ఉన్నవారు ఏప్రిల్ నెలలో 20, 24, 30, మే నెలలో 4, 8, 18, 29, తేదీలలో దృష్టి, వినికిడి లోపం వారికి ఏప్రిల్ 27, మేలో 15, 25 తేదీల్లో క్యాంప్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

విద్యార్థి మృతిపై అనుమానం

- మృతుని తల్లిదండ్రుల విలేకరుల సమావేశం
- ప్రమాదం కాదు-పక్కా ప్లానింగ్ అంటున్న కుటుంబ సభ్యులు
- మళ్లీ శవ పరీక్ష నిర్వహించి న్యాయం చేయాలని డిమాండ్

నవతెలంగాణ-పాల్వంచ రూరల్



పదవ తరగతి విద్యార్థి జక్కుల సంపత్ కుమార్ (15) కిన్నెరసాని వాగులో చెక్ డ్యాం వద్ద నీటిలో మునిగి చనిపోయిన సంఘటనపై అనుమానం ఉందని, అది ప్రమాదవశాత్తు జరిగింది కాదని, పక్కా పథకం ప్రకారం హత్య చేసి నీటిలో పడేసి ఉంటారని మృతుని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని సూరారం గ్రామంలో మార్చి నెల 24వ తేదీన ముగ్గురు స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లి మృతి చెందిన తమకుమారుడు సంపత్ మృతి పై పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ స్థానిక ప్రెస్ క్లబ్ నందు మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మృతుని తల్లితండ్రులు జక్కుల నాగలక్ష్మి-శేఖర్ మాట్లాడుతూ సంపత్ కుమార్ మృతి చెందిన రోజు ముగ్గురు స్నేహితులతో కలిసి వెళ్లినాడని, గ్రామంలోని సీసీ కెమెరాలు రికార్డు అయిన సమయం, స్నేహితులు చెప్పిన మాటల్లో అనుమానం కలిగిస్తున్నాయని అంతేకాకుండా మెడ భాగంలో నల్లగా కమిలిపోయి ఉందని, చెవి వద్ద గాయం ఉందని తెలిపారు. మృతదేహానికి శవ పరీక్ష కూడా సరిగా నిర్వహించలేదని అనుమానితులను పూర్తిస్థాయిలో విచారణ చేసి మళ్లీ శవపరీక్ష నిర్వహించాలని వేడుకున్నారు. అదేవిధంగా స్నేహితుల మధ్య మనస్పర్ధలు ఏమైనా ఉన్నాయా అని విచారణ చేయాలన్నారు. ఎస్సై చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ఫలితం లేదని, జరిగింది ఏదో జరిగిపోయింది ఇంకా ఆ విషయం వదిలేయండి అని మీ దగ్గర ఆధారాలు లేవు కదా అని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని కన్నీరు మున్నీరయ్యారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కల్పించుకొని సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని వేడుకొన్నారు.

గ్రామీణ ఎస్సై శ్రీనివాసు వివరణ

ఎస్సై శ్రీనివాస్‌ను ఫోన్‌లో సంప్రదించగా విద్యార్థి మృతిపై విచారణ జరిపించామని, ప్రమాదవశాత్తు జరిగిన సంఘటన అని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని కేసు నమోదు చేశామని తెలిపారు. కానీ ఇప్పుడు మృతుని తల్లిదండ్రులు మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని, ఈ విషయాన్ని పై అధికారులకు తెలియజేసి విచారణ జరుపుతామని తెలియజేశారు.

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

- రూ.9 లక్షల నిధులు మంజూరు
- డీఈఓ వెంకటేశ్వర చారి



నవతెలంగాణ-పాల్వంచ రూరల్

పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పూర్తిస్థాయిలో పారదర్శకంగా చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి సూచించారు. మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ పాండురంగాపురం పాఠశాల నందు ఇరిగేషన్ శాఖ అధికారులు, గ్రామ సమాఖ్య సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ పాండురంగాపురం జడ్పీహెచ్ఎస్ స్కూలుకు రూ.9 లక్షలు మౌలిక వసతుల కల్పనకు శాంక్షన్ చేసినట్టు, వీటిని పాఠశాలలో మంచినీటి సౌకర్యం, వ్యక్తిగత మరుగుదొడ్ల రిపేరు, విద్యుదీకరణ మొదలగు మౌలిక వసతులు విద్యార్థులకు అవసరమైన వాటిని పూర్తిస్థాయిలో కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి శ్రీరామ్ మూర్తి, హెచ్ఎం ఉత్తర కుమారి, ఎంపీఓ నారాయణ, డీఈవోలు రాణి, చంద్రశేఖర్, మురళి, ఏఈలు నీలావతి, చంద్రశేఖర్, ఊర్మిళ, సరస్వతి, ఏపీఎం రాంబాబు, ఏపీవో పోరండ్ల రంగా తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి శుభాకాంక్షలు : పూర్ణ

నవతెలంగాణ-లక్ష్మీదేవి పల్లి

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ మండల ఆర్గనైజర్ సెక్రెటరీ లావుడ్య పూర్ణ ప్రజలందరికీ మంగళవారం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..శ్రీరామ నవమి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు."హక్కుల కంటే బాధ్యత గొప్పదన్నది రామతత్వం! కష్టంలో కలిసి నడవాలన్నది సీతాతత్వం.."శ్రీరాముడు కష్టాల్లో మనో నిబ్బరం కోల్పోకుండా ముందుకు సాగి విజయం సాధించారని, శ్రీరామున్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలన్నారు.

ప్రసాద్ రెడ్డికి ఎంపీ టిక్కెట్టు కేటాయించాలి

నవతెలంగాణ-పాల్వంచ



పొంగులేటి ప్రసాద్ రెడ్డికి ఖమ్మం ఎంపీ టికెట్ కేటాయించాలని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, దంతేలబోర మాజీ సర్పంచ్ గద్దల రమేష్ మంగళవారం రెవెన్యూ భవన నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్‌లోని పొంగులేటి నివాసంలో గద్దల రమేష్ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. మంచి మనసున్న నాయకుడు కల్మషం లేని వ్యక్తి పొంగులేటి ప్రసాద్ రెడ్డికి ఖమ్మం ఎంపీ టికెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధి జరగాలంటే పొంగులేటి ప్రసాద్ రెడ్డితోనే సాధ్యమవుతుందని అన్నారు. ఖమ్మం అభివృద్ధికి పొంగులేటి కుటుంబం ఎంతో నిబద్ధతో క్రమశిక్షణతో, నీతి నిజాయితీగా పనిచేస్తుందని గద్దల రమేష్ అన్నారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ అధిష్టాన నిర్ణయమే నా నిర్ణయం అని పొంగులేటి అన్నారని తెలియజేశారు.

కబేళాకు తరలిస్తున్న గేదెలు స్వాధీనం

- గోశాలకు తరలింపు, కేసు నమోదు

నవతెలంగాణ-అశ్వారావుపేట

అనుమతులు లేకుండా గేదెలను అక్రమంగా రవాణా చేస్తున్న ఓ డీసీఎం వ్యాన్‌తో డ్రైవర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక ఎస్‌హెచ్ఓ, ఎస్ఐ శ్రీరాముల శ్రీను తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మంగళవారం రాత్రి ఆశ్వారావుపేట సమీపంలోని నందమూరి నగర్ సమీపంలోని అంతరాష్ట్ర చెక్ పోస్ట్ దగ్గర వాహనాలను తనిఖీ నిర్వహిస్తుండగా, ఏపీలోని ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న డీసీఎం వ్యాన్‌ను నిలిపి తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో 32 గేదెలు ఉన్నట్లు గుర్తించి, దీనిపై విచారణ చేయగా ఈ గేదెలను రాజమండ్రి సమీపంలోని జగ్గంపేట సంతలో కొనుగోలు చేసి అనుమతి పత్రాలు లేకుండానే ఆచంట వెంకన్న బాబు అనే వ్యక్తి హైదరాబాద్‌లోని ఓ కబేళకు తరలిస్తున్నట్లు తేలింది. దాంతో డీసీఎం వ్యాన్‌తో సహా డ్రైవర్‌ను పోలీస్ స్టేషన్కు తరలించి సీజ్ చేశారు. అదే విధంగా అక్రమంగా గేదెలను రవాణా చేస్తున్న వెంకన్న బాబు పై కేసు నమోదు చేసి, పట్టుకున్న గేదెలను పాల్వంచలో గల గోసంరక్షణ శాలకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.



ఉభయ జిల్లాల నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-దమ్మపేట

ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యుత్ ఉద్యోగుల సమావేశం మంగళవారం మండలంలో నిర్వ హించారు. మండల పరిధిలోని పార్కెలగండి తోటలో జరిగిన ఈ ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో జిల్లా నూతన కార్యవర్గంను, ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి జీ.సాయిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధీర్, డిస్కం అధ్యక్షులు బి.రఘునందన్, కార్యదర్శి టి.శేషగిరి, కె.రంగారావు, ట్రాన్స్‌కో అధ్యక్ష, కార్యదర్శులు తులసీరాం, బాలాక్షీ ఈ సమావేశానికి హాజరయ్యారు. అనంతరం ఉభయ జిల్లాలకు సంబంధించి నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా ఎంవి రమణారెడ్డి, కార్యదర్శి టి.శేషగిరిరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎ.లక్ష్మీనారాయణరావు, కార్యదర్శిగా పి.సూరి అదే విధంగా భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్షులుగా పి.హేమభద్రరావు, కార్యదర్శిగా సిహెచ్ మోహన్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్.వెంకటేశ్వర్లు, పి.రాజ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మాట్లాడుతూ సంస్థలోని ఖాళీలను భర్తీచేయాలని, పలు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిఎల్ఎన్ రావు, సురేష్, సీతారామయ్య, కోటేశ్వరావు, శ్రీనివాస్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహించాలి

- టీఎన్ఆర్ ట్రస్టు చైర్మెన్ తాండ్ర

నవతెలంగాణ-ములకలపల్లి



క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని టీఎస్ఆర్ ట్రస్టు చైర్మెన్ తాండ్ర వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం పాల్వంచ మండలం నారాయణరావుపేట గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో మండలానికి చెందిన తాండ్ర వెంకటేశ్వరరావు మాట్లాడారు. క్రీడల మూలంగా ప్రాంతాల మధ్య స్నేహభావం పెంపొందుతుందన్నారు. క్రీడలు శారీరిక ధారుడ్యాన్ని మెరుగుపర్చుతాయన్నారు. మొదటి బహుమతి రూ.35వేలు అందజేశారు. తొలుత తాండ్రకు క్రీడాకారులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు సీపీఐ రాష్ట్ర నాయకులు నరాటి ప్రసాద్ ఉన్నారు.

హజరత్ నాగుల్ మీరా దర్గాలో నేడు శ్రీ సీతా రాముల కల్యాణం

నవతెలంగాణ-ఇల్లందు

మండలంలోని సత్యనారాయణపురంలో ఉన్న హజరత్ నాగుల్ మీరా మౌలా చాన్ దర్గాలో నేడు శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీత రాముల కల్యాణం నిర్వహించనున్నట్టు నిర్వహణ కమిటీ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఉదయం 8 గంటల నుండి శ్రీ సీత రాముల కల్యాణం, అనంతరం శ్రీరామ పట్టాభిషేం కూడా జరుగునుందని తెలిపారు. మధ్యాహ్నం భోజనాల అనంతరం సాయంత్రం వివిధ ప్రదేశాల నుంచి వచ్చిన నృత్య కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఎదుర్కోలు ఉత్సవంలో పాల్గొన్న సీఎస్

నవతెలంగాణ-భద్రాచలం రూరల్





భద్రాచలం రామయ్య వారికి జరుగుతున్న ఎదుర్కోలు ఉత్సవంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి దంపతులు పాల్గొన్నారు. అదేవిదంగా సుప్రీంకోర్టు జడ్జి పిఎస్ నరసింహా స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, సమాచార పౌర సంబంధాలు, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, కలెక్టర్ ప్రియాంక అల, ఎస్పి రోహిత్ రాజ్, దేవస్థానం ఈఓ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించి...రాజ్యాంగాన్ని రక్షించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని

నవతెలంగాణ-కొత్తగూడెం



పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించి, భారత రాజ్యాంగాన్ని రాజ్యంగం కల్పించిన ప్రజాస్వామ్యాన్ని లౌకికతత్వాన్ని కాపాడుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక మంచికంటి భవన్‌లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ, మండల కార్యదర్శులు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ మరల అదికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని పూర్తిగా ధ్వంసం చేసి మనుధర్మ శాస్త్రాన్ని భారత రాజ్యంగంగా తీసుకొచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎన్నికలు లేకుండా ఒకే దేశం...ఒకే ఎన్నిక పేరుతో అధ్యక్షత తరహా పరిపాలన తీసుకొచ్చి పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి తూట్లు పోడవాలని బీజేపీ కుట్రలు చేస్తుందన్నారు. ఓటమి భయంతోనే బీజేపీ సెంటిమెంట్ అంశాలను ముందుకు తీసుకొచ్చి తమ పరిపాలనలో జరిగిన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తుందని ఆయన విమర్శించారు. ప్రజలు మధ్య మతవైషమ్యాలు సృష్టించి మతాల కుంపటిలో బీజేపీ చలి కాచుకుంటుందని ఆయన విమర్శించారు. నిరుద్యోగం పెరిగిన ధరలు, కుల దురహంకార హత్యలు మహిళలపై అత్యాచారాలు వంటి సమస్యలు చర్చకు రాకుండా సున్నితమైన మతపరమైన అంతాలను ముందుకు తీసుకొచ్చి ప్రజలలో సెంటిమెంట్ రెచ్చగొట్టి ఎన్నికల్లో లబ్ధిపొందాలనే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. రోజు రోజుకు ఇండియా కూటమి బలం పెరుగుతుందని రాష్ట్రాల వారిగా బిజెపి వ్యతిరేక పార్టీలు ఒకటై ఎన్నికల సర్దుబాటు చేసుకొని బీజేపీ ఓటమి లక్ష్యంగా పని చేస్తున్నాయని తెలిపారు. యూపీఏ ప్రభుత్వ హయంలో పార్లమెంట్లో వామపక్షాల బలంగా ఉండటం వలన ఉపాధీ హామీ, సమాచార హక్కు చట్టం, 1/70 చట్టం వంటి ప్రజలకు ఉపయోగకరమైన చట్టాలను సాధించాయని, వామపక్షాల బలం తగ్గడం వలన పార్లమెంట్‌లో ప్రజా సమస్యలను వినిపించే నాధుడే కరువైయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.

పార్లమెంట్ ఎన్నికల్లో వామపక్ష శక్తులను గెలిపించి ప్రజా గొంతుకలను కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేసారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో సీపీఐ(ఎం) పోటీ చేస్తుందని ఆయన తెలియచేశారు.

ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కార్యదర్శి వర్గ సభ్యులు ఏజె.రమేష్, యం.జ్యోతి, యంబి.నర్సారెడ్డి, కారం పుల్లయ్య, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, కొండపల్లి శ్రీధర్, ఎస్ఎ.నభి. రేపాకుల శ్రీనివాస్, వీర్ల రమేష్, భూక్య రమేష్, దొడ్డా లక్ష్మీనారాయణ, వై.వంశీ, గడ్డం స్వామి, గద్దల శ్రీను, దొడ్డా రవి తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులంతా ఒకే కుటుంబ సభ్యులే

- చాటి చెప్పిన కొండాపురం ముస్లిం సోదరులు

నవతెలంగాణ-మణుగూరు



మత సామరస్యానికి ప్రతీకలుగా మణుగూరు సింగరేణి ఏరియా కొండాపురం భూగర్భ గని ముస్లిం సోదరులు నిలవడం అభినందనీయమైన అంశం అని గని టీబీజీకేఎస్ నాయకులు నాగెల్లి వెంకట్ తెలిపారు. కొండాపురం గని ముస్లిం సోదరులు సమిష్టిగా కలసి మంగళవారం గని నందు విధులు నిర్వహిస్తున్న 300 మందికి పైగా కార్మికులకు అత్యంత రుచికరమైన సేమియా పాయసం సోదర భావంతో అందించినట్టు తెలిపారు. మంచి మనసుతో తేనీటి విందును అందించిన ముస్లిం సోదరుల కుటుంబాలు అల్లా దీవెనలతో చల్లగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రకీబ్, చాంద్ పాషా, అజస్ అలీ, జహీర్ ఖాన్, ఫరీద్ అజీజ్, హంజద్ పాషా ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రాములోరి కల్యాణానికి సగర వంశస్తుల పట్టు వస్త్రాలు

- భాగ్యనగరం నుంచి భద్రాచలం వరకు పాదయాత్రతో తరలివచ్చిన సగర సంఘం
- పట్టు వస్త్రాలు తలంబ్రాలతో భద్రాచలంలో సగరుల ర్యాలీ

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణానికి సగర వంశస్తులైన తెలంగాణ సగర సంఘం రాష్ట్ర నాయకులు మంగళవారం పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, వడి బియ్యం స్వామివారికి అందజేశారు. తాము శ్రీరాముని వంశస్థులము సగరులమని భాగ్యనగరం నుంచి భద్రాచలం వరకు పది రోజులపాటు పాదయాత్ర చేపట్టి తీసుకువచ్చిన పట్టు వస్త్రాలను భద్రాచలం పురవీధులలో మంగళ వాయిద్యాలతో ఊరేగించి స్వామివారి దేవాలయం పూజారులకు అందజేశారు. ఈ సందర్భంగా సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ శ్రీరామచంద్రుని వారసులుగా ఇకముందు ప్రతి సంవత్సరం కల్యాణానికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు తామే భద్రాచలంలో జరిగే కల్యాణానికి అందజేస్తామని తెలిపారు. తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, సలహాదారులు కేపీ రామ్ సగర, యాదాద్రి సగర అన్నదాన సత్ర సంఘం అధ్యక్షులు కేపీ రాములు సగర, సాల్ట్ మేకర్స్ ఫెడరేషన్ జాతీయ సలహాదారులు చాతిరి వెంకట్రావు సగర, రాష్ట్ర నాయకులు దిండి శేఖర్ సగర, దామోదర్ సగర, చీర్ల విష్ణు సగర, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవి సగర, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- ఒకే రోజు మూడు సహజ కాన్పులు
- ఆసుపత్రి సేవలను కొనియాడిన జిల్లా వైద్యాధికారి

నవతెలంగాణ-ఆళ్ళపల్లి



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక వైద్యాధికారులు అర్వపల్లి రేవంత్, సంఘమిత్రలు సూచించారు. ఈ మేరకు వారి పర్యవేక్షణలో సోమవారం ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు ఆళ్ళపల్లి ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ముగ్గురు నిండు గర్భిణీలకు వైద్య సిబ్బంది సహజ కాన్పులు చేశారు. ఈ మేరకు మంగళవారం ఆసుపత్రిలో వైద్యులు మాట్లాడుతూ.. పాతూరు గ్రామానికి చెందిన గలిగె లహరి అనే నిండు గర్భిణికి సోమవారం ఉదయం పూట పురిటి నొప్పులు రావడంతో భర్త లక్ష్మీనారాయణ ఆసుపత్రికి తీసుకుని వచ్చారన్నారు. అదేవిధంగా పీహెచ్‌సీ పరిధిలోని రాఘబోయినగూడెం గ్రామానికి చెందిన శ్రీలత అనే నిండు గర్భిణీని సైతం తన భర్త రవికుమార్ ఆసుపత్రికి తీసుకురాగా సహజ కాన్పు చేయడం జరిగిందన్నారు. వీరితో పాటు లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన పూసం నర్సయ్య భార్య సమ్మక్క నిండు గర్భిణి కాగా, సోమవారం అర్ధరాత్రి పురిటి నొప్పుల తీవ్రతరం కావడంతో కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారన్నారు. ఆమెకు సైతం వైద్య సిబ్బంది ఎంతో ఓపికతో చికిత్స అందించి, సహజ కాన్పు అయ్యేలా చేశారని చెప్పారు. ఈ మూడు కాన్పుల్లో.. రెండో కాన్పు రెండు, మొదటి కాన్పు ఒకటని తెలిపారు. ప్రస్తుతం ముగ్గురు తల్లి పిల్లలు క్షేమంగా ఉన్నారని, వారికి కిట్ అందజేసి, పిల్లలకు జనరల్ చెకప్ నిమిత్తం చిన్న పిల్లల వైద్య నిపుణులను సంప్రదించేందుకు కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశామని చెప్పారు. దీనికి ముందు ఇదేవిధంగా గత ఏడాది మే 15వ తేదీన ఆసుపత్రిలో ఒకే రోజు మూడు సహజ కాన్పులు చేసిన సందర్భాన్ని వైద్యులు గుర్తుచేశారు.

విషయం తెలిసిన జిల్లా వైద్యాధికారి జేవీయల్ శిరీష ఆళ్ళపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు, సిబ్బంది సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, పలువురు వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-టేకులపల్లి

ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) జిల్లా నాయకులు డి.ప్రసాద్, ఎట్టి నరసింహారావులు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని బోడు పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల ఉపాధిహామీ కూలీలను సమస్యలను అడిగి తెలుసుకొని మాట్లాడారు. వేసవికాలంలో జీవనం కోసం ఉపాధి పనిచేస్తున్న కూలీలకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని, అనేక రకాల సమస్యలతో కూలీలను ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొలతలతో సంబంధం లేకుండా రోజుకు రూ.750 కూలి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పూనెం లక్ష్మయ్య, ఈసాల లాలాయ్య, పూనెం రామచంద్రు, ఎట్టి సురేష్, బాలరాజు, సీతమ్మ, యశోద, సారమ్మ, బాలమ్మ, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు అభ్యర్థులకు ఐటీఐ ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ-మణుగూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి, శిక్షణ శాఖ పారిశ్రామిక అనుభవం గల ప్రయివేట్ అభ్యర్థులకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్టు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రం ఐటీఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ తెలిపారు. మంగళవారం ఐటీఐకి సంబంధించిన ఏదేని ట్రేడులలో 3 సంవత్సరాల పారిశ్రామిక అనుభవం ఉన్న అభ్యర్థులకు సంబంధిత ట్రేడు పరీక్షలకు (ఏఐటీటీ) హాజరయ్యే వారికి సువర్ణ అవకాశాన్ని ఉపాధి, శిక్షణ శాఖ కల్పిస్తున్నట్టు ప్రభాకర్ తెలియజేశారు. ఐటీఐలలో (ఒకటి, రెండు సంవత్సరాల కోర్సులకు) ఏదేని ట్రేడ్‌కు సంబంధించిన కనీసం మూడు సంవత్సరాల అనుభవం కలిగి ఉండి 21 సంవత్సరాలు నిండిన అభ్యర్థులు ఆయా ట్రేడులలో (కోర్సులలో) సర్టిఫికెట్ (ఎన్‌టీసీ) పొందుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 19వ తేదీ లోపు వరంగల్‌లోని రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం నందు నేరుగా వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చునని తెలియజేశారు. మరిన్ని వివరాలకు సెల్ 9440206990 వరంగల్ అడ్రస్ రీజనల్ డిప్యూటీ కార్యాలయం, ప్రభుత్వ ఐటీఐ కళాశాల (బాలుర) ములుగు ఎక్స్ రోడ్ వరంగల్ సంప్రదించగలరని తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-మణుగూరు

ఏజీహెచ్ఎస్ మణుగూరు హాస్టల్ నందు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినట్టు నేత్ర వైద్యాధికారి గంజికుంట్ల సంజీవరావు మంగళవారం తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 123 మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి ముగ్గురుకి కళ్ళజోళ్ళు అవసరమని నిర్ధారించినట్టు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ గోపీలాల్, జి.సంజీవరావు, నేత్ర వైద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు మహాలక్ష్మి, ఆర్‌బీఎస్‌కే వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ దరఖాస్తు గడువు పెంపు

నవతెలంగాణ-టేకులపల్లి

కోయగూడెం సింగరేణి ఆధ్వర్యంలో ఓపెన్ కాస్ట్ చుట్టుపక్కల గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులకు స్కిల్ డెవలప్మెంట్ కోర్సులపై ఉచిత శిక్షణ గతంలో ఇచ్చిన దరఖాస్తు గడువును ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించినట్టు సింగరేణి అధికారులు తెలిపారు. ఇల్లందు ఏరియాలోని సింగరేణి కుటుంబాల, మాజీ సింగరేణి ఉద్యోగుల, సింగరేణి ప్రాజెక్ట్ ప్రభావిత పునరావాస, పరిసర గ్రామాల నిరుద్యోగ యువతకు సింగరేణి ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ కోర్సులపై ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, సింగరేణి పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులు ఇట్టి అవకాశాన్ని పొడిగించినట్టు, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మొత్తం 38 వృత్తి కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. కాస్మోటాలజీ కోర్సుకు ఇలాంటి విద్యా అర్హత అవసరం లేదని, ఇతర కోర్సులకు డిగ్రీ, డిప్లమా, ఐటీఐ, 10వ తరగతి పాస్ అయి ఉండాలని ఒక్కొక్క బ్యాచ్‌కు 20 మందికి శిక్షణ ఇవ్వబడుతుందని, ఇల్లందు ఏరియాకు చెందిన 18 నుండి 42 వయసున్న యువతీ, యువకులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్ ఎస్‌సీసీఎల్ వెబ్ సైట్ ద్వారా WWW.Scclmines.com/apprenticeship నందు 30.04.2024 లోపు దరఖాస్తులు చేసుకొని, ప్రింట్ తీసుకున్న కాపీ, సర్టిఫికెట్స్, ఇల్లందు ఏరియా ఎంవీటీసీ కార్యాలయం నందు సమర్పించాలని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ఇల్లందు ఏరియా పరిసరాలు ప్రాంతాల యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి అధికారులు తెలిపారు.

ఇల్లందు : నిరుద్యోగ యువతీ, యువకులకు స్కిల్ డెవలప్మెంట్ కోర్సులపై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఇచ్చిన దరఖాస్తు గడువును ఈనెల (ఏప్రిల్) 30వ తేదీ వరకు పొడిగించినట్టు తెలిపారు. సింగరేణి పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉపాధి కూలీలకు రోజుకు రూ.750 కూలి చెల్లించాలి

నవతెలంగాణ-ఇల్లందు

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.750 ఇవ్వాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, అఖిలభారత రైతు-కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా నాయకులు సూర్యపాక నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని మిట్టపల్లిలో ఉపాధిహామీ కూలీలతో ఏర్పాటుచేసిన గ్రూప్ మీటింగ్లో వారు పాల్గొని మాట్లాడారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదు

నవతెలంగాణ-మణుగూరు

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల జీవో ప్రకారం కార్మికులకు వేతనాలు ఇవ్వడం లేదని ఏటీసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.లక్ష్మీనారాయణ యాజమాన్యాన్ని విమర్శించారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ... 12:00 గంటలు పని చేయించుకుంటూ ఎనిమిది గంటలకు కూడా వేతనం ఇవ్వడం లేదు లేదన్నారు. సింగరేణి ఉన్నత అధికారులు దీనిపై స్పందించి సమస్య పరిష్కరించాలని, లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మణుగూరు సింగరేణి ఓసి 2 హిందుస్థాన్ ట్రేడ్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ కార్మికుల సమస్యలపై జీఎం జి.సుబ్బారావుకు సమస్యలను మూడు నెలల క్రితం నుండి వివరించినప్పటికీ ఏమాత్రం స్పందన లేదన్నారు. ఇంకా వేధింపులు ఎక్కువయ్యాయని, కార్మికుల పట్ల కక్ష సాధింపుకు దిగుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదని, యాజమాన్యం తన విధానం మార్చుకోవాలని సూచించారు. కార్మికుల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా సంబంధిత సింగరేణి అధికారులు స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని, లేకపోతే ఏఐటియుసి, సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు (జి.వి), ఆదెర్ల సురేందర్, కొత్తపల్లి సీతారాములు, అవినాష్ ,కార్యదర్శి జావిద్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లలో అధికారులు

నవతెలంగాణ-దుమ్ముగూడెం

శ్రీరామనవమి సందర్భంగా నేడు పర్ణశాలలో జరిగే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం సందర్భంగా పర్ణశాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పర్ణశాల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అధికారులు తాగునీటి ఏర్పాట్లతో పాటు, పారిశుద్ధ్య పనులను విస్తృతంగా చేపడుతున్నారు. మూడు మంచినీటి ట్యాంకర్ల ద్వారా మిషన్ భగీరథ నీటిని ఐదు చోట్ల ఏర్పాటు చేసిన మంచినీటి కేంద్రాలతో పాటు కల్యాణం జరిగే ప్రాంతం వద్ద మంచినీటి ట్యాంకర్లను అందుబాటులో ఉంచారు. దీంతోపాటు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 20, దేవాలయం ఆధ్వర్యంలో 10 పర్మినెంట్ మరుగుదొడ్లతోపాటు, రెండు చోట్ల 15 తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. గోదావరి ప్రాంతంలో భారీఖ్యాడ్లను ఏర్పాటు చేసి గజ ఈతగాలను అందుబాటులో ఉంచారు. ఇరిగేషన్ ఏఈఈ రాజ్ సుహాస్ ఆధ్వర్యంలో ఐదు తాత్కాలిక షవర్లను ఏర్పాటు చేశారు. పారిశుధ్యం పనులను విస్తృతంగా చేపట్టేందుకు ఐదు జోన్లుగా విభజించి 75 మంది పారిశుధ్య కార్మికులతో ప్రత్యేక సానిటేషన్ పనులు చేపడుతున్నట్టు ఎంపీఓ, పర్ణశాల గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి పి.ముత్యాలరావు తెలిపారు.

వెబ్‌సైట్‌లో సీతారామచంద్ర స్వామి కల్యాణ వేడుకల టికెట్లు

- దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు

నవతెలంగాణ-పాల్వంచ

ఈ నెల 17వ తేదీన జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవ వేడుకల టికెట్లు భక్తుల సౌకర్యార్థం https://bhadradritemple.telangana.gov.in వెబ్‌సైట్ నందు అందుబాటులో ఉంచినట్లు సమాచార పౌర సంబంధాలు, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు తెలిపారు. భక్తులు ఆన్‌లైన్ ద్వారా టికెట్లు కొనుగోలు చేసి స్వామివారి కల్యాణ వేడుకలు వీక్షించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ఉభయ దాతలకు 7500 గోత్రనామాలు కూడా చదవడం జరుగుతుంద, స్వామి వారి వస్త్రాలు, తలంబ్రాలు కూడా ఇవ్వనున్నట్టు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

జూలూరుపాడు : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన మండలంలోని బేతాళ పాడుగ్రామంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం... బేతాళ పాడు గ్రామానికి చెందిన కిలారు నరసింహారావు (45) మంగళవారం ఉదయం సమీప గ్రామమైన పడమటి నర్సాపురం మిర్చి కూలీల కోసం వెళుతుండగా ఎదురుగా వేగంగా వస్తున్న ఆటో ఢీకొనడంతో నరసింహారావు కాళ్ళకు, తలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే 108 వాహనం ద్వారా కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. తన భర్త మృతికి ఆటో డ్రైవర్ చింతల సాయి గణేష్ కారణమని మృతుని భార్య కిలారు లక్ష్మి చేసిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ తిరుపతిరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు మోటార్ సైకిళ్లు ఢీ - ఇరువురికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ - బోనకల్

మండల పరిధిలోనే రావినూతల వైపు ఆర్ వో బి బ్రిడ్జి పై మంగళవారం రాత్రి జరిగిన రెండు మోటార్ సైకిళ్ల ప్రమాదంలో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. ఎస్సై కడగండ్ల మధుబాబు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన, మండల కేంద్రంలోని కవితా బిల్డింగ్ స్టేషన్ యజమాని చేబ్రోలు రవికుమార్ గోవిందాపురం ఎల్ నుంచి తన మోటార్ సైకిల్ పై బోనకల్ వెళ్తున్నాడు. అదే సమయంలో వైరా మండలం గొల్లెన పహాడ్ కి చెందిన కళ్లెం భూషయ్య తన మోటార్ సైకిల్ పై బోనకల్ వస్తున్నాడు. ఇరువురు ఒకే వైపు నుంచి వస్తూ ప్రమాదవశాత్తు రావినూతల వైపు గల ఆర్ఓబి బ్రిడ్జి మీద ఢీ కొట్టుకున్నారు. ఈ ప్రమాదంలో రవికుమార్, భూషయ్య తీవ్రంగా గాయపడ్డారు. ఇరు వాహనాలు కూడా దెబ్బతిన్నాయి. సంఘటన స్థలాన్ని ఎస్సై కడగండ్ల మధుబాబు సందర్శించారు. 108 ద్వారా ఇరువురిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.





సాయి అలేఖ్యకు అభినందనలు

నవతెలంగాణ-మధిర

యూపీఎస్సీ సివిల్స్ ఫలితాలలో మధిర టౌన్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రావూరి ప్రకాష్‌రావు కుమార్తె సాయి అలేఖ్య ఐపీఎస్‌గా సెలెక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా రావూరి సాయి అలేఖ్యకు మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు, టౌన్ ఎస్ఐ సంధ్య, పోలీస్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.



కబడ్డీ పోటీలను తిలకించిన పొంగులేటి బ్రదర్స్..

నవతెలంగాణ -కూసుమంచి

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని జీళ్లచెర్వులో పొంగులేటి యువసేన కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్ జిల్లాలు స్థాయి కబడ్డీ ముగింపు పోటీలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ప్రసాద్ రెడ్డి హాజరై మంగళవారం తిలకించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని ఫైనల్ మ్యాచ్ లను ప్రారంభించారు.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO.182 OF 2020

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No.15-169, 1st Floor, NVR Complex, Near Bus Stand, Sathupally, Khammam District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Mr.Bairu Srinivasanjana Chary, & 4 Others
To
Opponent No.1.Mr.Bairu Sinivasa njana Chary, S/o.Venkta Chary, Age: 34Yrs, R/o.H.No.3-114, Sura yya Banjar, Penubally Mandal, Khammam District.507302 ......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/Dispute for the recovery of the money of Rs. 1,34,250=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted **to 07-05-2024** for your appearance.
Take Notice that in default of your appearance in person before the DeputyRegistrar of Chits/Arbitrator, Khammam on the above said date **at 11:30 AM** the matter will be determined setting you exparte.

Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO.197 OF 2020

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No.15-169, 1st Floor, NVR Complex, Near Bus Stand, Sathupally, Khammam District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Mr.Sunnam Prasad, & 5 Others
To
Opponent No.3.Jara Nagaraju, S/o.Ramulu, Age:31 Yrs, Occ: S.A (Social), MPUPS, Reddygudem, R/o.H.No.2-190, Yethalakunta Village, Sathapully Mandal, Khammam District. 507316. ......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/Dispute for the recovery of the money of Rs. 5,70,828=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted **to 07-05-2024** for your appearance.
Take Notice that in default of your appearance in person before the DeputyRegistrar of Chits/Arbitrator, Khammam on the above said date **at 11:30 AM** the matter will be determined setting you exparte.

Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO.214 OF 2020

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No.11-2-108, Main Road, Opp. Ashrama High School, Gandhinagar, Palvancha, Bhadra dri Kothagudem District, Represe nted by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Mr.Putti Narasimha Rao, & 3 Others
To
Opponent No.2.Bojja Suryanaraya na, S/o.Jogaiah, Age: 47yrs, Occ: Coal Cutter, SCCL,Srirampur Area, Mandamarri Emp.Id:02359748, R/o.Morampalli Banjar, Burgam pahad Mandal, Bhadradri Kotha gudem District.507114
Opponent No.3.Billa Srinu, S/o. Krishna, Age: 31yrs, Occ: Warder/ Buglar PC, Bhadrachalam, R/o.H. No.4-111, Morampalli Banjar, Burg ampahad Mandal, Bhadradri Kothagudem District. 507114. ......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/Dispute for the recovery of the money of Rs. 9,212=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted **to 07-05-2024** for your appearance.
Take Notice that in default of your appearance in person before the DeputyRegistrar of Chits/Arbitrator, Khammam on the above said date **at 11:30 AM** the matter will be determined setting you exparte.

Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO.157 OF 2020

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No.4-1-8/A, Beside Pattabhiramayya Hospital, Ram nagar, Chunchupally, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Mr.Boda Priyadarshini, & 3 Others
To
Opponent No.1. Smt.Boda Priyada rshini, D/o.Salman Raj, Age:34Yrs, Occ:Teacher little Birds High School, R/o.H.No.4-2-20/20 SCB Nagar, Garimellapadu, Garipeta, Kothagudem Mandal, Bhadradri Kothagudem District.507101.
Opponent No.2.Boda Kantha Rao, S/o.Sanjeeva Rao, Age: 54, Occ: Staff Car Drivers, All India Radio, Kothagudem, R/o.H.No.4-2-20/A SCB Nagar, Ramavaram, Kotha gudem Mandal, Bhadradri Kotha gudem District. 507101. ......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 1,49,082=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted **to 07-05-2024** for your appearance.
Take Notice that in default of your appearance in person before the DeputyRegistrar of Chits/Arbitrator, Khammam on the above said date **at 11:30 AM** the matter will be determined setting you exparte.

Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO.160 OF 2020

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No.4-1-8/A, Beside Pattabhiramayya Hospital, Ramna gar, Chunchupally, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Mr.Thokala Sandeep, & 3 Others
To
Opponent No.1.Thokala Sandeep, S/o.Sunderdas(late), Age: 28 yrs, Occ: Photographer,R/o.H.No.5-11-99, Cooli Line, Kothagudem Mandal, Bhadradri Kothagudem District.
Opponent No.3.Yata Odelu, S/o. Durgaiah, Age: 50yrs,Occ:Security Guard, S&PC,SCCL, Kothagudem, Emp Id: 0351710, R/o.H.No.3-1-9 6, Hanuman Basthi, Kothagudem Mandal, Bhadradri Kothagudem District.
Opponent No.4.Thokala Venkata Ramana, W/o. Sunderdas, Age: 49 yrs, Occ: Staff Nurse,Dr.C.Rama Krishna, Hospital, Kothagudem, R/o.H.No.5-11-99, Cooli Line, Kothagudem Mandal, Bhadradri Kothagudem District. ......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 12,377=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted **to 07-05-2024** for your appearance.
Take Notice that in default of your appearance in person before the DeputyRegistrar of Chits/Arbitrator, Khammam on the above said date **at 11:30 AM** the matter will be determined setting you exparte.

Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO.98 OF 2022

M/s. Kapil Chits (Kosta) Private Limited, D.NO.2-3-117, Ist Floor, Near Rajiv Gandhi Statue, Gandhi chowk, Khammam Town & District, Represented by its Foreman, CH.Thirupathi Rao, S/o.Venkate swarlu, Age: 34 yrs, Occ: Foreman Of above. ....DISPUTANT

VERSUS

Mr.Surepally Venkateswarlu, & 5 Others
To
Opponent No.4.Shaik Usman Pasha, S/O.Rajab Ali, Age: 33 yrs, OCC: Police Constable-2734, PS Kusumanchi, R/O.H.No.5-92, Cheruvumadharam Village, Nela kondapally Mandal, Khammam Dist.
Opponent No.6.Shaik Hameed, S/O.Saidalli, Age: 30 yrs, OCC: AR Constable-994,Kothagudem, R/O.H.No.5-95/72, B.C.Colony, Cheruvumadharam Village, Nelakondapally Mandal, Khammam Dist. ....OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs.1,06,961/-** against you and others and where as the above Arbitration/Dispute is posted **to 30-04-2024** for your appearance.
Take Notice that in default of your appearance in person before the DeputyRegistrar of Chits/Arbitrator, Khammam on the above said date **at 11:30 AM** the matter will be determined setting you exparte.

Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO.90 OF 2022

M/s.Kapil Chits (Kosta) Private Limited, D.NO.2-3-117, Ist Floor, Near Rajiv Gandhi Statue, Gandhi chowk, Khammam Town & District, Represented by its Foreman, CH.Thirupathi Rao, S/o.Venkate swarlu, Age: 34 years, Occ: Foreman Of above. ....DISPUTANT

VERSUS

Mr.Vangaveeti Nagendar,& 5 Others
To
Opponent No.2.Parepalli Rama Rao, S/O.Guravaiah, Age: 43 yrs, OCC: Prop of Vijaya Sai Kiranam, Khammam, R/O.H.No.10-6-179/ 1/A, Raparthi Nagar, Khammam Town & District.
Opponent No.4.Pothuganti Praveen Kumar, S/O.Purusho tham, Age: 56 yrs, OCC: Prop of M/s Praveen Enterprises, Khamm am, R/O.H.No.2-1-275/1, Raghava Mahal Road, PSR Road, Khammam Town & District. ....OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 1,16,519/- against you and others and where as the above Arbitration/ Dispute is posted **to 30-04-2024** for your appearance.
Take Notice that in default of your appearance in person before the DeputyRegistrar of Chits/Arbitrator, Khammam on the above said date **at 11:30 AM** the matter will be determined setting you exparte.

Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO.99 OF 2022

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.NO.9-4-2, Ist Floor, Sri Sai Complex, Station Road, Kham mam Town & District, Represented by its Foreman, V.Madhukar S/o Kasiviswanadam, .Age:38Yrs, Occ: Foreman Of above, ...DISPUTANT

VERSUS

Mr.Banoth Sarma, & 7 Others
To
Opponent No.1.Banoth Sarma, S/O.Venkatram, Age:52 yrs, OCC: Hindhi Pandit Gr-2 in T.W.A.H.S at Relakayalapali, R/O.H.No.15-05-1 05/A, Chaithanaya Nagar, Indira Nagar Colony,Khammam Town & District.
Opponent No.2.TejavathMansingh, S/O. Jethya, Age:51yrs, OCC: S.G.T at Govt TWAHS Relakaya lapalli Village at Singareni Mandal, R/O.H.No.1-128, Panthulu Nayak Thanda Village, Singareni Mandal ,Khammam District.
Opponent No.3.Erpa Balaraju, S/O.Papaiah, Age: 33 yrs, OCC: P.D at Govt TWAHS Relakaya lapalli R/O.H.No.16-23, Kotha gumpu Village, Rompaid Post, Yellandu Mandal, Bhadradri Kotha gudem Dist.
Opponent No.4.Guguloth Bhaskar Rao, S/O.Eriya, Age: 45 yrs, OCC: T.P, Gr-II Govt TWAHS Relakayala palli Village at Singareni Mandal, R/O.H.No.7-13,Ganesh Township, Ballepalli, Yellandu Road, Kham mam Town & District.
Opponent No.6.Banoth Balaji, S/O. Rama, Age: 51 yrs, OCC: S.G.T - G.P.S in Govt T.W.A.H.S at Usirika yalapalli, Singareni Mandal, Kham mam, R/O.H.No.5-6-97/3/1, Paka banda Bazar, Khammam Town & District. ....OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs.32,508=00 against you and others and where as the above Arbitration/ Disputeis posted **to 30-04-2024** for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrarof Chits/Arbitrator, Khammam on the above said date **at 11:30 AM** the matter will be determined setting you exparte.

Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO.174 OF 2020

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No.15-169, 1st Floor, NVR Complex, Near Bus Stand, Sathupally, Khammam District, Represented by its Branch Manag er Cum Foreman, ...DISPUTANT

VERSUS

Mr.Lakavath Satish, & 4 Others
To
Opponent No.3.MadakamSrinivasa Rao, S/o.Muthyalu, Age: 27 yrs, Occ: Police Constable-3140, OSD Office, Kothagudem, R/o.H.No.1-2 0, Yatalakunta Village and Post, Sathupally Mandal, Khammam District.
Opponent No.4.Thati Sunil Kumar, S/o.Laxmi Narayana, Age: 28 yrs, Occ: Police Constable-3113, OSD Office, Kothagudem, R/o.H.No.1-7 6, Yatalakunta Village and Post, Sathupally Mandal, Khammam District.
Opponent No.5.Edula Krishnaiah, S/o.Nagaiah, Age: 44yrs, Occ: SGT, MPPS, Annapureddypalli, Chandrugonda , Emp Id: 1616626, R/o.Ramasigaram Village and Post, Kukunoor Mandal, East Godavari District. ......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/Dispute for the recovery of the money of Rs. 1,68,000=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted **to 07-05-2024** for your appearance.
Take Notice that in default of your appearance in person before the DeputyRegistrar of Chits/Arbitrator, Khammam on the above said date **at 11:30 AM** the matter will be determined setting you exparte.

Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO.191 OF 2020

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No.15-169, 1st Floor, NVR Complex, Near Bus Stand, Sathupally, Khammam District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Mr.Burugu Srikanth Vinay Kumar, & 4 Others
To
Opponent No.4.Jonnala Gadda Venkata Ramana, S/o.Arjaiah, Age; 44 yrs, Occ:T.S.R.T.C. Driver, Empl.Code: 825688, Sathupally Depot, R/o.H.No.5-7, SC Co.lony, Marlapadu Village, Vemsoor Man dal, Khammam District.507164.
Opponent No.5.Tokala Anil Kumar, S/o.Prasad, Age;40yrs,Occ:Private Employee, R/o.H.No.6-3-1247/34 3/2/A, Raj Nagar, MS Maqtha, Khairathabad, Hyderabad. 500082. ......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/Dispute for the recovery of the money of Rs. 1,45,832=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted **to 07-05-2024** for your appearance.
Take Notice that in default of your appearance in person before the DeputyRegistrar of Chits/Arbitrator, Khammam on the above said date **at 11:30 AM** the matter will be determined setting you exparte.

Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO.222 OF 2019

M/s.Kapil Chits(Telangana) Private Limited, H.No.13-3-212/6, Cherla Road, Bhadrachalam, Town, Bhad radri Kothagudem District, Repre sented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Mr. Bangaru Saraswathi, & 5 others
To
Opponent No.2.Bavandla Ramesh, S/o.Anjaneyulu, Age: 46 Yrs, Occ: Foremen-I, KTPS.,Palvancha, R/o. Q.No.F-572, B-Colony, Near KTPS Hospital, Palvancah Mandal, Bhadradri Kothagudem Dist. ......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/Dispute for the recovery of the money of Rs.1,85,261=00 against you and others and where as the above Arbitration/Dispute is posted **to 07-05-2024** for your appearance.
Take Notice that in default of your appearance in person before the DeputyRegistrar of Chits/Arbitrator, Khammam on the above said date **at 11:30 AM** the matter will be determined setting you exparte.

Chit Arbitrator, Deputy Registrar of Chits, Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO.175 OF 2020

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No.15-169, 1st Floor, NVR Complex, Near Bus Stand, Sathupally, Khammam District, Represented by its Branch Manager Cum Foreman, ...DISPUTANT

VERSUS

Mr.Nakka Harish Kumar, & 3 Others
To
Opponent No.1.Mr.Nakka Harish Kumar, S/o.Pitchaiah, Age: 53 Yrs, Occ: Lecturer, C.V. Raman Junior College, R/o.H.No.6-43, Ambedkar Nagar, Kistaram Post, Sathu pally Mandal, Khammam District. 507303.
Opponent No.4.Ubbana Srinivas, S/o.Benjiman, Age: 53, Occ: Police Head Constable-1693, Palvancha Police Station, R/o.H.No.6-47, Ambedkar Nagar, Kistaram Post, Sathupally Mandal , Khammam District.507303. ......OPPONENTS

- జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్

నవతెలంగాణ ఖమ్మం

ఎన్నికల విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో హెూం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్, 85 ఏండ్లు పైబడిన వారికి, దివ్యా%శ్%గులకు హెూం ఓటింగ్ సౌకర్యాన్ని ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. మూడు రోజుల పాటు, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు హెూం ఓటింగ్ నిర్వహించబడుతుందన్నారు. హెూం ఓటింగ్ రూట్ షెడ్యూల్ ను పొలిటికల్ పార్టీలకు, పోటీచేసే అభ్యర్థులకు ముందుగా తెలియపర్చాలన్నారు. హెూం ఓటింగ్ లో ఓటింగ్ గోప్యత పాటించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ను మే 4 నుండి మే 8 వరకు చేపట్టనున్నట్లు, ఇందుకై నియోజకవర్గ ప్రధాన కార్యస్థానాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఖమ్మం నియోజకవర్గ పరిధిలో ఓటు ఉన్న సిబ్బందికి ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ జారీ చేస్తారని, ఇతర నియోజకవర్గాల్లో ఓటు ఉన్న వారికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేస్తారని ఆయన తెలిపారు. ప్రతిరోజు హెూం, పోస్టల్ బ్యాలెట్ ల వివరాలు సంబంధిత ఏఆర్ఓ కు సమర్పించాలన్నారు. బ్యాలెట్ పేపర్ లో ఓటింగ్ విషయమై చేయాల్సిన, చేయకూడని పనులపై ప్లెక్సీ ని ఫెసిలిటేషన్ కేంద్రాల్లో ప్రదర్శించాలన్నారు. స్ట్రాంగ్ రూం లు తెరవడం, ప్రోటోకాల్ ఖచ్చితంగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జెడ్పి సిఇఓ



వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, మదన్ గోపాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
8 పేజీలు సమగ్ర తెలుగు దినపత్రిక భద్రాచలం
బుధవారం 17, ఏప్రిల్ 2024
www.navatelangana.com

శ్రీ సీతారాముల కళ్యాణం చూద్దాం రారండి...
ప్రత్యేక అనుబంధం



శ్రీ సీతారాముల కళ్యాణం చూద్దాం రారండి...

నవతెలంగాణ భద్రాచలం రూరల్ (ఏప్రిల్ 17) :

శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన ప్రారంభమైన వసంతపక్ష శ్రీ సీతారాముల తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలు.దక్షిణ భారతంలోనే అత్యంత పవిత్ర దివ్య క్షేత్రం పవిత్ర గోదావరి శబరి సమ్మేళన తీర ప్రాంతం ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలు ఆహ్లాదకరమైన ప్రకృతి అందాలు కొలువై ఉన్న భద్రగిరిలో జానకి రాముల పరిణయ మహోత్సవంలో ఎన్నో ఎన్నో ప్రత్యేకతలు.... మరెన్నో విశిష్టతలు..... ఏకశిల మండపంగా పిలిచే మిధుల ప్రాగ్నములో భక్త రామదాసు చేయించిన మాంగల్యంతో అభిజిత్ లగ్నంలో దశరథ మహారాజు ప్రధమ పుత్రుడైన శ్రీ రామచంద్ర మూర్తి జనక మహారాజు కుమార్తె అయిన సీతమ్మ తో జరిగే పరిణయ వేడుకలు చూసేందుకు దేశ నలుమూల నుండి లక్షలాది భక్తులు శ్రీరామ నామ జపంతో భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక చింతతో వేద మంత్రాల నడుమ వైష్ణవ సంప్రదాయాలతో జరుగుతుండగా... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు తీసుకురాగా... భద్రాచల ప్రాముఖ్యతను దేశ నలుమూలల వినిపించేలా దేవాదాయ శాఖ ఏర్పాట్లు చేయగా.. ఆలయ ప్రధాన అర్చకులు కళ్యాణ తంతును నిర్వహించే మహంతర కార్యక్రమానికి సంబంధించిన ప్రత్యేక కథనాలతో నవతెలంగాణ దినపత్రిక అందిస్తున్న ప్రత్యేక సంచిక

వివరాలు 3లో...



సీతారామ లక్ష్మణులు నడయాడిన

పుణ్య నేల పర్ణశాల

- వనవాస ఘట్టాలు
  పర్ణశాలలో నేటికీ సజీవ సాక్ష్యాలు
- దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధిగాంచిన క్షేత్రం
  పర్ణశాల శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయం



నవతెలంగాణ -దుమ్ముగూడెం

భద్రాచలానికి అనుబంధాలయమైన పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దివ్య క్షేత్రం దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రంగా వెలుగొందుతోంది. పర్ణశాల శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనం కోసం దేశ నలుమూలల నుండి ఇక్కడికి భక్తులు వస్తుంటారు. ఆనాడు దండకారణ్యంగా ఉన్న పర్ణశాల ప్రాంతంలో శ్రీ సీతారామ లక్ష్మణ స్వాములు సంచరించారని, అరణ్యవాస సమయంలో పంచవటి కుటీరాన్ని ఏర్పాటు చేసుకుని, సుమారు రెండున్నర ఏళ్ళు ఇక్కడే ఉన్నట్లు పర్ణశాలలో నేటికీ సజీవ సాక్ష్యాలుగా దర్శనమిస్తున్న ఆనవాళ్లను బట్టి చెప్పవచ్చు... ఆ సమయంలో సీతారామ లక్ష్మణ స్వాములు అటవీ ప్రాంతంలో లభించే పండ్లు, ఫలాలను ఆరగించేవారని పురాణాలు చెబుతున్నాయి.

సీత కుటీర ప్రదేశం

వనవాస సమయంలో దండకారణ్యంలో సంచరిస్తూ ఆనాడు సీతారామలక్షణ స్వామి వారు ఇక్కడికి వచ్చి, గోదావరి తీరం వెంబడి పంచవటి కుటీరాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఒకనాడు మాయలేడి వారు ఉంటున్న కుటీర ప్రదేశానికి వచ్చింది. ఆ సమయంలో సీతాదేవి మాయ రూపంలో ఉన్న బంగారు లేడిని చూసి దాని చర్మంతో తనకు వస్త్రాభరణం కావాలని కోరుతుంది. భార్య మాట కోసం రాముడు దానిని సంహరించడానికి వెంటాడుతూ అడవికి వెళ్తాడు. రాముడు ఎక్కు పెట్టిన బాణానికి మాయలేడి చనిపోతూ లక్ష్మణా లక్ష్మణా అంటూ చనిపోతుంది. మాయలేడి మాటలు విన్న సీతాదేవి మీ అన్నయ్య రాముడికి ఏదో ఆపద వచ్చినట్లు ఉంది.. లక్షణా అంటూ తెలుపుతుంది. దీంతో వదిన మాటకు జవదాటని లక్ష్మణుడు సీతాదేవిని కుటీరం నుండి బయటకు రావద్దంటూ మూడు లక్ష్మణ రేఖలు గీసి అడవికి వెళ్తాడు. అదే సమయంలో రావణాసురుడు జంగం వేషంలో భిక్షాటనకు వస్తాడు. ఆకలితో ఉన్న జంగమయ్యను చూసి చలించిన సీతాదేవి పండ్లు ఫలాలతో లక్ష్మణుడు గీసిన రేఖలను దాటి బయటకు వస్తుంది. ఆ సమయంలో రావణాసురుడు తన నిజస్వరూపాన్ని ప్రదర్శించడంతో సీతాదేవి మూర్ఛిల్లి పోతుంది. వెంటనే రావణాసురుడు సీతాదేవిని భూమి నుండి పెకిలించి పర్ణశాల గోదావరి అవతలి భాగంలో ఉన్న రథం గుట్ట మీదుగా సీతాదేవిని ఎత్తుకెళ్తాడు. అందుకే ఆ గుట్టను ఇప్పటికీ రథం గుట్టని పిలుస్తుంటారు. సీతాదేవిని రావణాసురుడు ఎత్తుకెళ్తున్న సమయంలో జటాయువు పక్షి అడ్డుకునే ప్రయత్నం చేస్తుంది. ఆ సమయంలో రావణాసురుడు తన ఖడ్గంతో జటాయువు పక్షిపై దాడి చేయగా భద్రాచలం పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎటపాక గ్రామంలో, ప్రస్తుతం ఏపీలో ఉన్న శ్రీరామగిరి ప్రాంతంలోని రేకపల్లిలో గ్రామంలో రెక్కలు పడిపోతాయి. అందుకే ఆ గ్రామాన్ని రేఖపల్లి అని పిలుస్తుంటారు. దీంతోపాటు కుటీర ప్రదేశంలో సీతారాముడి పాదాలు సైతం దర్శనమిస్తుంటాయి. ఆనాడు రాముడు పూజించిన ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయం సైతం అక్కడే ఉంది.

సీతా నార చీరల ప్రాంతం

భద్రాచల రామయ్య దర్శనానికి వచ్చిన భక్తులు పట్టణానికి 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న పర్ణశాల ఆలయ చరిత్ర, విశిష్టతను తెలుసుకునేందుకు పర్ణశాల వస్తుంటారు. వనవాస సమయంలో సీతాదేవి స్నానమాచరించడం కోసం పర్ణశాలకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్మణ గుట్టకు బాణం సంధించి నీళ్ల రప్పిస్తాడు. సీతాదేవి స్నానమాచరించిన సీతవాగు వద్ద అనేక పురాణ ఆనవాళ్ల నేటికీ సజీవంగా దర్శనమిస్తాయి. సీతాదేవి స్నానమాచరించిన తర్వాత ఆర వేసుకున్న రంగురంగుల చీరలు రాతి రూపంలో కనిపిస్తాయి. ఖాళీ సమయంలో ఆటలాడుకున్న వామన గుంటలు, పండ్లు ఫలాలు సేవించిన రాతి పళ్లెం, రాముడు ఆర వేసుకున్న ఉత్తరేణి, రాముడు కూర్చున్న రాతి సింహాసనం, రాముడు పాదాలు వంటివి సీతా నార చీరలు ప్రదేశంలో దర్శనమిస్తాయి. దీంతోపాటు లక్ష్మణుడు సూర్పనక్క చెవులు కోసిన చెట్టు కూడా అక్కడే ఉంది. ఇక్కడికి వచ్చిన భక్తులు ఆ చెట్టుకి రాయి వేయడంతో పాటు, సీతమ్మ వారి పసుపు కుంకుమలను అతి పవిత్రంగా భావించి తీసుకెళ్తుంటారు. రామాయణ చరిత్రలోని సీతారామ లక్ష్మణుల వనవాస దృశ్యాలు పర్ణశాలలో కనిపించే ఆనవాళ్ల సజీవ సాక్ష్యాలు అనే చెప్పవచ్చు.

వంతెన నిర్మాణానికి 55 ఏండ్లు





నవతెలంగాణ-భద్రాచలం

ఆలయ పట్టణమైన భద్రాచలంలోకి ప్రవేశించేందుకు వీలుగా గోదావరి నదిపై ఒక వంతెన ఉన్న విషయం తెలిసిందే. 1964లో ఆలయ పట్టణానికి అనేక మంది భక్తులను తీసుకువెళుతున్న ఒక కంట్రీ బోటు కూలిపోవడంతో అనేక మంది మరణించారు. దీంతో నాటి ప్రభుత్వం ఈ వంతెనను నిర్మించింది. అప్పటి నుండి, హైదరాబాద్, తెలంగాణలోని ఇతర ప్రాంతాల నుండి భద్రాచలం డివిజన్‌లోకి ప్రవేశించడానికి వంతెన ఏకైక మార్గం. వంతెన నిర్మించి 55 ఏళ్లు పూర్తయ్యాయి. భద్రాచలం, ఛత్తీస్‌గఢ్, ఒడిషా మరియు ఆంధ్రప్రదేశ్‌లకు వెళ్లేందుకు భారీ లోడు మరియు దేశీయ వాహనాలు మాత్రమే వెళ్లే ఏకైక మార్గంగా వంతెనపై ట్రాఫిక్ చాలా రెట్లు పెరిగింది. ప్రతి రోజూ 3 వేలకు పైగా వాహనాలు ఈ బ్రిడ్జి గుండా వెళుతున్నాయి. వాస్తవానికి భద్రాచలం పట్టణంలో 5 వేల నుంచి 10 వేల వరకు వాహనాలు ఉన్నప్పుడే వంతెన నిర్మాణం జరిగింది. జనాభా పెరుగుదల కారణంగా, గత కొన్ని దశాబ్దాలుగా వాహనాల సంఖ్య పెరిగింది. ఈ వంతెనపై ట్రాఫిక్ పెరుగుదల కారణంగా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (NHAI) అధికారులు కొత్త వంతెనను ప్రతిపాదించారు. 65 కోట్ల అంచనా వ్యయంతో దీని నిర్మాణం చేపట్టారు. 2015లో ఓ ప్రైవేటు ఏజెన్సీకి పనులు అప్పగించారు. రెండేళ్లలో వంతెన నిర్మాణాన్ని ఏజెన్సీ పూర్తి చేయాల్సి ఉంది. నాలుగేళ్లు గడిచినా 50 నుంచి 60 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. ఫలితంగా, NHAI అధికారులు ఏజెన్సీకి 6.5 కోట్ల రూపాయల జరిమానా విధించారు. ఇదిలా ఉండగా, వాహనదారులు ప్రతిరోజూ వంతెనను ఉపయోగిస్తున్నారు. ఎట్టకేలకు 15 ఏప్రిల్, 2024 సోమవారం రెండో బ్రిడ్జిని కలెక్టర్ ప్రియాంక అల ప్రారంభించారు. నేటి నుండి పాత వంతెనలు పై ఒన్ వే ట్రాఫిక్ అమలులోకి వచ్చింది.

శ్రీ సీతారాముల పరిణయ ప్రత్యేకత

మిధులపురిలో లోకా నాయకుడి కళ్యాణం

- ఆధ్యాత్మిక చరిత్రలోనే
- అత్యంత ప్రాముఖ్యత కలిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

లోకానికి మంగళ శుభం కలిగించే కళ్యాణ వేడుక విశ్వశాంతి కలగాలంటే కుటుంబ వ్యవస్థ బాగుండాలి. కుటుంబ వ్యవస్థ బాగుండాలంటే భార్యాభర్తలు అన్యోన్యత బాగుండాలి. అటువంటి ఆదర్శ దంపతులకు చిహ్నంగా కొలిచే సీతారాముల కళ్యాణ వేడుకను అనుసరించే ఈ దేశ హిందూ సంస్కృతి సంప్రదాయాలలో కళ్యాణ తంతుల నిర్వహించటం ఆనవాయితీగా వస్తుంది.

ఆగమశాస్త్రం ప్రకారం శ్రీరాముడి పుట్టినరోజు నాడే భద్రాచలంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించి ఆ ఉత్సవాన్ని అనుసరించే దేశవ్యాప్తంగా అన్ని రామ ఆలయాలలో కళ్యాణ తంతును నిర్వహిస్తుందని ఆగమశాస్త్రం స్పష్టం చేస్తుంది. 1674వ సంవత్సరంలో ప్రభుత్వానికి చెందిన ఆరు లక్షల రూపాయల నిధితో కంచర్ల గోపన్న భద్రాచలం గోదావరి నది తీరాన సీతారాములకు ఆలయాన్ని నిర్మించగా రామదాసు గురువైన రఘునాథ్ బట్టర్ నిర్ణయం మేరకు భద్రాచలం సీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ఆధ్వర్యంలోనే ప్రతి సంవత్సరం శ్రీరామనవమి వేడుకలు నిర్వహించడం ప్రారంభమైంది. శ్రీరామనవమిని నిర్ణయించడానికి శాస్త్రాలను పరిశీలించి నవమిని నిర్ణయించడం జరుగుతుంది. శ్రీ రామ నవమి నిర్ణయించేటప్పుడు పంచ రాత్ర ఆగమాన్ని వైష్ణవ సంప్రదాయాన్ని ప్రధానమైన ప్రామాణికంగా తీసుకొని భద్రాచలంలో సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించడం జరుగుతుంది. భద్రాచలంలో





సీతారాముల కళ్యాణం ఏనాడు జరుగుతుందో ఆనాడే దేశవ్యాప్తంగా జరుపుకోవాలని ప్రామాణిక్యమైన పద్ధతిని భద్రాచలం క్షేత్రంలోనే ఉంది. అంతటి ప్రాముఖ్యత గల సీతారాముల కళ్యాణ మహోత్సవానికి రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతి ఏటా స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు, మంగళసూత్రాలను అందించటం ఆనాటి నిజాం ప్రభువు తానిషా కాలం నుండి ఆనవాయితీగా వస్తుంది. వైదిక విధానం ప్రకారం పంచమ ఆగమ శాస్త్రం చెప్పిన విధంగా వైష్ణవ సంప్రదాయానికి అనుగుణంగా స్వామివారి కళ్యాణ మహోత్సవం జరిగిన మరునాడే స్వామివారికి పట్టాభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.

మిథిలా కళ్యాణ మండపానికి శిల్పకళ శోభ

జానకి రాముల పరిణయ వేడుక నిర్వహించే వేదిక మిథిలా ప్రాంగణం శిల్పకళా శోభతో రూపుదిద్దుకుంది. అయోధ్యపురి రామయ్య సుగుణాల రాశి సీతమ్మను రామాలయ సమీపంలోని మిథిలపురి కళ్యాణ మండపంలో వివాహం ఆడుతారు. 1964 వరకు సీతారాముల కళ్యాణ మహోత్సవం రామాలయంలోనే ఉత్తర ద్వారం వద్ద నిర్వహించేవారు. అప్పటి ప్రభుత్వం 1960 సంవత్సరంలో మిథిలా స్టేడియం నిర్మాణానికి పూనుకోగా మండప నిర్మాణం 1964 సంవత్సరంలో పూర్తయింది. తమిళనాడు రాష్ట్రం నుండి తెప్పించిన ప్రత్యేక రాయితో ప్రముఖ శిల్పా కళాకారుడు గణపతి స్థపతి దీనిని సుందరంగా తీర్చిదిద్దగా శిల్ప సంపద వైభవాలకు ప్రతీకగా నిలిచింది. వివిధ భుజాలు కలిగిన విశ్వేక్షణుడి పూజలు సూక్ష్మమైన ఆంజనేయ స్వామి విగ్రహం తోకమడ సన్నటి పుల్ల తిరుగుతూ కనిపిస్తుంది. మండపంపైన ధనరాసులు సురలు నరులు, మునులు రూపాలను చెక్కగా సింహం నోట్లో నుండి తిప్పితే గలగల తిరిగే రాయి ఆలిస్తంభంపై సుదర్శన చక్రం గొలుసు ఇవన్నీ ఒకే రాయితో చెక్కి శుభమంతంగా తీర్చిదిద్దబడింది. అందుకే దీన్ని ఏకశిలా మండపం అని పిలుస్తారు. ఇన్ని ప్రత్యేకతలు కలిగి ఉన్న మిథిలా ప్రాంగణంలో జరిగే సీతారాముల కల్యాణానికి దేశవ్యాప్తంగా ప్రత్యేక ప్రతిష్ట ఉంది. సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఉపయోగించే తలంబ్రాలకు వినియోగించే బియ్యాన్ని పండించే పంట వరి నారుకు భద్రాచల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అత్యంత పవిత్రంగా పండించి గోటితో ఒలిచి ఆ బియ్యాని తలంబ్రాలకు వినియోగిస్తారు. వసంత పంచమి రోజున ముత్తైదులతో తలంబ్రాలను కలిపే తంతుని ప్రారంభించి నాటి నుండి పెళ్లి పనులను ప్రారంభిస్తారు. రామయ్య ను పెళ్లి కొడుకు చేసిన నాటినుండి వైదిక సిబ్బంది రోజు ఒక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ కల్యాణ తంతును కొనసాగిస్తారు. అత్యంత ప్రాముఖ్యత కలిగిన కళ్యాణాన్ని తిలకించేందుకు దేశ నలుమూలల నుండి లక్షలాది భక్తులు యాత్రికులు భద్రగిరికి చేరుకొని సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొంటారు.

భద్రాద్రి దివ్య క్షేత్రానికి ప్రత్యేక విశిష్టత....

తండ్రి మాట జవదాటని తనయుడిగా ఒకే బాణం ఒకే పత్ని వ్రతుడు అనే విశిష్ట గుణములు కలిగిన సీతారామచంద్ర మూర్తి తన తండ్రికి ఇచ్చిన మాట ప్రకారం వనవాసం కోసం ఈ ప్రాంతంలో సంచరించారని పురాణాలు చెబుతుండగా దేశంలోనే ప్రత్యేక విశిష్టత గల 25 శ్రీరామ దివ్య క్షేత్రాలలో భద్రాచల దివ్య క్షేత్రానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. భద్రగిరి చుట్టూ జీవ నది అయిన పవిత్ర గోదావరి ప్రదక్షిణలు చేస్తూ పాపికొండలు కలవడం ఈ క్షేత్రంలో మరో విశేషం. అంతేకాకుండా ఈ భద్రగిరి సమీపంలోనే శబరి గోదారి నదుల సమ్మేళనం కూడా ఉండటంతో పాటు భద్రాచలం అతి సమీపంలోని గుండాల ప్రాంతంలో ఉష్ణ గుండాళం ఉండటం విశేషం. భద్రాచల రామాలయానికి అనుబంధంగా ఉన్నటువంటి పర్ణశాలలో సీతారాములు సంచరించిన కాలంనాటి స్మృతులు నేటికీ సజీవంగా ఉండటం ఓ ప్రత్యేకతగా నిలిచింది. పచ్చని అరణ్య ప్రాంతం తోపాటు పాపికొండల అందాలు ఈ ప్రాంతానికి అదనపు ఆకర్షణగా నిలుస్తున్నాయి.

చెట్టు.. పుట్టే.. దైవం

- తునికాకు, విప్పపూవే జీవన ఆధారం....
- పోడు వ్యవసాయమే ఆధారం
- కారడవిలో కాకతీయ వారసులు ఈ ఆదివాసీలు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

చెట్టు.. పుట్ట.. ప్రకృతినే దైవంగా కొలుస్తూ.. అడవి సంస్కృతి సంప్రదాయాలను కొనసాగిస్తూ.. నాగరికతకు మూల పురుషులుగా నిలుస్తున్న ఆదివాసీలపై నవతెలంగాణ అందిస్తున్న ప్రత్యేక కథనం....

పూర్వపు భద్రాచల ఉమ్మడి డివిజన్ ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు నిలవుగా ఉండేది. డివిజన్లోని చింతూరు, వీఆర్పురం, కూనవరం, భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడులతో కలిపి వేద భూమిగా పోరాటాల గడ్డగా ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలతో కలుషితం లేని జీవన విధానం కలిగి ఉన్న ప్రాంతం వేసవి కాలం మొత్తం తునికాకు విప్ప పువ్వు, తేనెని సేకరించటమే ఆదివాసీల ప్రధాన ఆచారం. టెక్నాలజీ అభివృద్ధి అయినప్పటికీ పాత పద్ధతిలోనే వ్యవసాయ ఆచారాలను పాటిస్తూ ఓ పక్కన అడవిని సంరక్షిస్తూనే పోడు వ్యవసాయాన్ని నమ్ముకుని జీవించటం ఈ ప్రాంత ఆదివాసీల ప్రత్యేకం.

మతోన్మాద విష సంస్కృతిని దరిచేరనీయకుండా చెట్టు, పుట్ట, ప్రకృతి గ్రామ దేవతలను ఇలవేల్పులుగా కొలుస్తూ పూర్వపు గిరిజన సంస్కృతి సంప్రదాయాలలోనే ఉత్సవాలను నిర్వహించుకోవడం నేటికీ ఈ ప్రాంతంలో కొనసాగుతున్న ఆచారం. కాయ కష్టం చేసే ఆదివాసీలు అంబలి, తాటి కళ్ళు ఆరోగ్య రహస్యాలుగా నేటికీ నాటు వైద్యానికే ప్రాధాన్య ఇస్తుంటారు. గుంపులు గుంపులుగా జీవిస్తూ వివాహమైన విషాదమైన ఒకరికి ఒకరు తోడుగా నిలుస్తూ కుటుంబ విలువలను ప్రపంచానికి తెలియజేస్తున్నారు.

కారడివిలో కాకతీయ వారసులు ఈ ఆదివాసీలు

వ్యవసాయానికి కావలసిన నీటిని సమకూర్చుకునేందుకు కుంటలను, చెరువులను స్వతహాగా ఆదివాసీలే నిర్మించుకుంటూ డిగ్రీలు చదివిన ఇంజనీర్లకు సైతం అంతు పట్టని విధంగా వ్యవసాయానికి సరిపడా నీటిని నిలువుంచేలా నిర్మించుకోవడంలో ఆదివాసీలు కాకతీయుల వారసులుగా నిలుస్తున్నారు. వ్యవసాయానికి సరిపడా నీటితో పాటు చేపలను సైతం పెంచుతూ కార్పొరేట్



వ్యవసాయానికి సవాలు విసురుతున్నారు.

ఆదివాసీల చెంతకు రామయ్య.....

సీతారామచంద్ర స్వామి వారు వనవాస సమయంలో ఈ ప్రాంతంలో నడియారన్న ప్రధాన విశ్వాసంతో ఈ ప్రాంత ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలతో రామయ్యను కొలవటం నాటి రామదాసు కాలంనాటి నుండి ఆచారంగా వస్తుంది. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం శబరి స్మృతి యాత్ర పేరుతో పోకల దమ్మక్క ఉత్సవాల పేరుతో ఆదివాసీ గిరిజనులను రామయ్య చెంతకు తీసుకువచ్చి వారి సంస్కృతి సంప్రదాయంలోనే రామయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించడమే కాక స్మృతి యాత్రలను ఆలయ అధికారులు నిర్వహిస్తున్నారు.

ఆదివాసీలపై పెరుగుతున్న వేధింపులు దాడులు

కలుషితం లేని అమాయక ఆదివాసీలపై ఇటు పోలీసులు అటు మావోయిస్టులు రెండు వైపుల నుండి వేధింపులు దాడులు అంతకంతకు పెరుగుతున్నాయి. గతంలో విచ్ఛిన్నకర ఉద్యమాల వైపు వెళ్లకుండా మార్క్సిస్టు పార్టీ ఆదివాసీలను చైతన్యవంతులను చేయటమే కాక పోలీసుల వేధింపుల నుండి మార్క్సిస్టు పార్టీ అండగా నిలిచేది. ఇటీవల కాలంలో మార్క్స్ స్టు పార్టీ ఈ ప్రాంతంలో కొంత బలహీనపడిన నేపథ్యంలో మళ్లీ ఆదివాసీలపై అటు మావోయిస్టులు ఇన్ఫార్మర్ల పేరుతో దాడులు చేయటం ఇటు పోలీసులు కొరియర్ల పేరుతో వేధింపులకు గురి చేయటం కనిపిస్తుంది. పేరుకే ఈ ప్రాంతంలో ఐటీడీఏ ఉన్నప్పటికీ ఆదివాసీల అభివృద్ధికి కావలసిన నిధులు విధులు కల్పించడంలో పాలకుల నిర్లక్ష్యానికి ఆదివాసులు బలవుతున్నారని స్పష్టమవుతుంది. ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు పుట్టినిల్లుగా ఉన్నటువంటి ఉమ్మడి భద్రాచలం డివిజన్‌ని పాలకులు, పోలవరం పేరుతో ముక్కలు చెక్కలుగా విభజించి సుమారు 264 ఆదివాసీ గ్రామాలు పోలవరం ప్రాజెక్టుతో జల సమాధి చేసే కుట్రను తిప్పి కొట్టాలంటే ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ హాఫ్ మార్క్సిస్టుకి పూర్వవైభవం రావాలని ఈ ప్రాంత మేధావులు ఆకాంక్షిస్తున్నారు.

భద్రాద్రిలో ఇంటింటికీ 'భోగాల' గ్యారెంటీ

- బలరాం నాయక్ విజయానికి బాటలు వేస్తున్న శ్రీనివాసరెడ్డి
- ప్రచారంలో దూసుకుపోతూ కాంగ్రెస్
- పెద్దల దృష్టిని ఆకర్షిస్తున్న భద్రాద్రి నేత



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మానుకోటలో కాంగ్రెస్ జెండా ఎగిరేసేందుకు భద్రాచలం పట్టణంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను గడపగడపకు తీసుకువెళటంలో భోగాల శ్రీనివాసరెడ్డి తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ కరుడుగట్టిన కార్యకర్తగా గుర్తింపు పొందిన భోగాల శ్రీనివాస్ రెడ్డి గ్రంథాలయం చైర్మెన్‌గా పనిచేసిన కాలంలో గ్రంథాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. అంతేకాకుండా పలు స్వచ్ఛంద సంస్థలలో ప్రధాన బాధ్యతలు నిర్వహించిన అనుభవంతో తనకున్న సత్సంబంధాలన్నీటిని కాంగ్రెస్ పార్టీ గెలుపుకి వినియోగిస్తూ రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. పూర్తిస్థాయిలో ఏ రాజకీయ పార్టీ ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించినప్పటికీ పట్టణంలో శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు గత పది రోజుల నుండి కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోని పట్టణ వ్యాప్తంగా ఇంటింటికి తీసుకు వెళుతూ ప్రచారంలో ముందు నిలుస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో స్వల్ప తేడాతో ఓటమిపాలైనప్పటికీ గత ఎన్నికల జరిగిన పొరపాటులను పునరావృత్తం కాకుండా ఇప్పటి నుండే ఈ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ ప్రత్యర్థులకు చెమటలు పట్టించడంలో భోగాల శ్రీనివాస్ రెడ్డి తనదైన శైలిలో రాజకీయ ఎత్తుగడలు పన్నుతున్నారు. ఇప్పటికే ఐదు గ్రామపంచాయతీలను భద్రాచలంలో కలుపుతామన్న కాంగ్రెస్ పార్టీ హామీతో ఆ పార్టీకి పెరుగుతున్న ఆదరణను ఓట్ల మార్చడంతో పాటు కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకు వెళ్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న భోగాల శ్రీనివాసరెడ్డిపై కాంగ్రెస్ అధిష్టానం కూడా ప్రత్యేక దృష్టి పెట్టినట్టుగా తెలుస్తుంది. సహచర నాయకులను కలుపుకుంటూ కిందిస్థాయి కార్యకర్తలకు అండగా నిలుస్తూ కాంగ్రెస్ పార్టీ ఎజెండాను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ బలరాం నాయక్ గెలుపులో కీలకపాత్ర పోషిస్తున్న భోగాల శ్రీనివాస్ రెడ్డికి పార్లమెంట్ ఎన్నికల అనంతరం మంచి రాజకీయ భవిష్యత్తు ఉంటుందని సీనియర్ కాంగ్రెస్ నాయకుల అభిప్రాయపడుతున్నారు.

బలరాం నాయక్ గెలుపుతో పాటు రాహుల్ గాంధీని ప్రధాని చేయటమే లక్ష్యం

- భోగాల శ్రీనివాస్ రెడ్డి గ్రంథాలయం మాజీ చైర్మెన్



తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన నాటినుండి సంక్షేమ ప్రజా పాలన మొదలైంది. ఇదే ఉత్సాహంతో రానున్న పార్లమెంటే ఎన్నికలలో మానుకోటలో కాంగ్రెస్ జెండాన్ని ఎగిరేసి బలరాం నాయక్‌ని పార్లమెంటుకి పంపడంతో పాటు రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడటమే లక్ష్యంగా ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకటరావు చేరికతో పార్టీ బలం మరింతగా పెరిగింది. డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య నేతృత్వంలో పాత, కొత్త నాయకులను కలుపుకొని ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నాము. గత పది సంవత్సరాలలో భద్రాచలం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ చేసిన ద్రోహాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్తూ రానున్న ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో ఎవరు ఊహించని మెజార్టీ కాంగ్రెస్ పార్టీకి రావటం ఖాయం. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు పార్టీలో తప్పక మంచి భవిష్యత్తు ఉంటుంది అనటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.





బీజేపీ పాలకుల వివక్షతకు గురవుతున్న భద్రాద్రి రామయ్య




• పోలవరంతో జల సమాధి చేసే కుట్ర

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

రామనామ జపంతో ఓట్లను దండుకునే బీజేపీ పెద్దలు భద్రాద్రి రామయ్యపై మాత్రం వివక్షతను కొనసాగిస్తున్నారు. పకృతి అందాలకు నిలయమైన భద్రాచలం ఏజెన్సీని పోలవరం ప్రాజెక్టుతో జల సమాధి చేయాలని కంకణం కట్టుకుంది. ఉత్తర అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించి ఎన్నికల బరిలో దిగుతున్న బీజేపీ ప్రభుత్వం దక్షిణ భారతంలోనే విశిష్టత ప్రాముఖ్యత కలిగిన భద్రాచల క్షేత్రాన్ని మాత్రం కనుమరుగు చేయాలని కుట్రలు పొందుతుంది. 2014 సంవత్సరంలో కేంద్రంలో అధికారులు చేపట్టిన మరుక్షణమే ఆర్డినెన్స్ పేరుతో ఈ నియోజకవర్గాన్ని ముక్కలుగా విభజించడమే కాక పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలం పట్టణంలో చెత్త వేసుకునే చోటు కూడా లేకుండా ఆనుకొని ఉన్న పంచాయతీలను సైతం ఆంధ్రలో కలిపి తీరని ద్రోహం చేసింది. బీజేపీ చేసిన పాపం ఫలితంగా భద్రాచల పట్టణ విస్తరణకు నోచుకోకపోగా రామయ్య భూములు సైతం ఆంధ్రాకు వెళ్లిపోవడంతో అనేక రకాల వివాదాలకు దారితీస్తుంది. పోలవరం ప్రాజెక్టు వద్ద కాపర్ వాల్ మాత్రమే పూర్తయినప్పటికీ 2022 వ సంవత్సరంలో వచ్చిన వరదలకు భద్రాచల నియోజకవర్గ మొత్తం అతలాకుతలమైన విషయం తెలిసిందే. అదే పోలవరం ప్రాజెక్టు పూర్తయితే భద్రాచల భవిష్యత్తు ఏంటి అన్నది ఇప్పుడు ప్రశ్నగా నిలుస్తుంది. పోలవరం ప్రాజెక్ట్ జాతీయ ప్రాజెక్టుగా పరిగణించిన నేపథ్యంలో ఆ ప్రాజెక్టు ద్వారా వచ్చే ముంపుకు సైతం బాధ్యత కేంద్ర ప్రభుత్వాన్నిదేనని చట్టాలు చెబుతున్నప్పటికీ పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో వచ్చే నష్టాన్ని నివారించేదుకు కరకట్ట రిటైనింగ్ వాలు తోపాటు కరకట్టాను మరమ్మత్తులు చేపట్టి ఈ ప్రాంతాన్ని రక్షించాల్సిన బాధ్యత కేంద్రంపై ఉన్నప్పటికీ అవేమీ పట్టనట్టు బీజేపీ సర్కారు ఈ ప్రభుత్వంపై నిర్లక్ష్య వైఖరి కొనసాగిస్తుంది.

భద్రాచలం రక్షణ కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం

మచ్చ వెంకటేశ్వర్లు సీపీఐ(ఎం) భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్



2006లో అప్పటి రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు శంకుస్థాపన చేసిన నాటి నుండి ప్రమాదాన్ని ముందే గుర్తించి పోలవరానికి వ్యతిరేకంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేక రకాల పోరాటాలు నిర్వహించాము. ధర్నాలు, రాస్తారోకోలు నిర్బంధాలతో పాటు సర్వేలను అడ్డుకుంటూ అనేక రకాల పోరాటం నిర్మించడమే కాక లాఠీల దెబ్బల తోపాటు తూటాలు కూడా లెక్కచేయకుండా పోరాటాలు నిర్వహించాం. పోలవరం ప్రాజెక్టు వ్యతిరేకంగా జరిగిన పోరాటంపై పోలీసులు బుల్లెట్ల వర్షం కురిపించి పార్టీ కార్యకర్తలను 25 రోజులపాటు జైల్లో నిర్బంధించిన లెక్కచేయకుండా ఉద్యమాన్ని కొనసాగించాం. 2014వ సంవత్సరం నియోజకవర్గాన్ని విభజించడానికి కూడా వ్యతిరేకిస్తూ అప్పటి శాసనసభ్యులు సున్నం రాజయ్య అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం కూడా చేయకుండా నిరాహార దీక్షకు దిగి ఈ ప్రాంతం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడారు. అధికారంలో ఉన్న బీజేపీ సర్కార్ ఈ ప్రాంతంపై చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా సీపీఐ(ఎం) ఎప్పుడు పోరాడుతూనే ఉంటుంది. భవిష్యత్తులో ఈ ప్రాంత రక్షణ కోసం కలిసొచ్చే అన్ని రాజకీయ పార్టీలను, సంస్థలను సంఘాలను కలుపుకొని ఎంతటి ఉద్యమానికైనా సిద్ధంగా ఉంది.

దండకారణ్యంలో కోదండ రాముడు

- 1970లో నిర్మించిన పురాతన రామాలయం
- అయోధ్య నుండి సాధువులు రాకతో జాతరను తలపించిన పూర్వ రోజులు
- 80 కిలోమీటర్లు కాలినడకన వెళ్లి నిర్మాణ సామగ్రి సమీకరణ
- ప్రజా మద్దతు లేదని నెపంతో రాములోరి గుడిని మూపించిన మావోయిస్టులు
- భద్రతాబలగాల చొరవతో తెరుచుకున్న ఆలయం
- ఆ రామాలయానికి అలనాటి వైభవం

> "చుట్టూ పచ్చని దండకారణ్యం.. జిల్లా కేంద్రానికి 80 కిలోమీటర్ల దూరం... వాహన సౌకర్యం లేని పరిస్థితి.... దేవదేవుని పై ఉన్న భక్తితో 80 కిలోమీటర్లు నడిచి సిమెంటు, రాయి, ఇనుప ఊసలు మోసి మరీ నిర్మించిన ఆలయం.. శ్రీరామనవమిని పురస్కరించుకొని కాకులు దూరని కీకారణ్యంలో ఆలయం గురించి నవతెలంగాణ అందిస్తున్న ప్రత్యేక కథనం"



నవతెలంగాణ-చర్ల

కాకులు దూరని కారాడివిలో కోదండ రాముని ఆలయం 1970 సంవత్సరంలో బిహారీ మహారాజ్ నిర్మింప చేశారు. సుకుమా జిల్లా లంఖ పాల్, కేరళ పెండ గ్రామాల సరిహద్దులో సుమారు 80 కిలోమీటర్లు జిల్లా కేంద్రానికి కాలినడకన నడిచి వచ్చి నిర్మాణ సామాగ్రి సిమెంటు, ఇటుక, ఊసలు తలపై మోసుకొని వచ్చి ఎంతో భక్తి శ్రద్ధలతో సీతారామ లక్ష్మణ పాలరాతి విగ్రహాలతో ఆలయాన్ని నిర్మించారు. ఆలయం నిర్మాణం జరిగినప్పటి నుండి ఆదివాసీ గ్రామంలో మాంసం, మద్యపానీయాలు ఆదివాసులు పూర్తిగా వీడనాడి ప్రతి ఏటా రామ మాలలు ధరిస్తూ పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేవారు. పూజా కార్యక్రమాలు భక్తులతో కిటకిట లాడడం అయోధ్య వంటి పుణ్యక్షేత్రాల నుండి సాధువులు, ఋషులు వచ్చి ఆ గ్రామంలో ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. భక్తి భావం పెరగడం ఇతర గ్రామాల నుండి సైతం కోదండ రాముని దర్శనానికి భక్తులు క్యూ కట్టడం, గ్రామంలో ఒక ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. భక్తి భావంతో హింసను వదిలి ఆ ప్రాంతంలో ఉండే మావోయిస్టులకు అక్కడి ప్రజలు మద్దతు తెలపకుండా ఉండడంతో ఆగ్రహించినా మావోయిస్టులు 2003 సంవత్సరంలో ఆలయాన్ని మూసివేయాలని నిర్ణయం తీసుకున్నారు. నిర్ణయం తీసుకున్నదే తడువుగా రామ మందిరాన్ని అపవిత్రం చేసి మూసి వేశారని అక్కడి ప్రజలు తెలుపుతున్నారు. సుమారు 21 సంవత్సరాల పాటు దీప ధూప నైవేద్యాలు లేక రామాలయం శిథిలావస్థకు చేరుకున్న క్రమంలో ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన సీఆర్పీఎఫ్ 74వ బెటాలియన్ జవాన్లు ఆలయ తలుపులు తీపించి రామాలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. నేడు ఇక్కడ ఎంతో భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. ఆలయానికి అలనాటి వైభవం సంతరించుకుంది. కేవలం గ్రామస్తులు మావోయిస్టులకు మద్దతు ఇవ్వలేదని ఒకే ఒక కారణంతో ఆలయాన్ని మూపించారని ప్రజలు వాపోతున్నారు. భద్రతాబలగాలు చొరవ చూపి ఆలయాన్ని తెరిపించడం చాలా సంతోషకరంగా ఉందని అక్కడ పూజారి పటేల్, సర్పంచు, ప్రజలు తెలుపుతున్నారు.

పామేడులో సీతారాముల కళ్యాణం



సరిహద్దు చతీస్‌గడ్ బీజాపూర్ జిల్లా ఊసూరు బ్లాక్ పామేడులో నేడు సీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు పటేల్ గడప సత్యనారాయణ, సర్పంచ్ బీరబోయిన గణపతి, పూజారి గడప సుదీర్ తెలిపారు. 1986లో ప్రతిష్ఠించిన సీతారామ లక్ష్మణ స్వామివారి ఆలయంలో ప్రత్యేక కళ్యాణ మూర్తులకు రంగ రంగ వైభవంగా కళ్యాణం నిర్వహిస్తున్నామని, ఈ కళ్యాణానికి పామేడుతో పాటు చుట్టుపక్కల ఉన్న ఆదివాసి గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణాన్ని తిలకిస్తారని, కళ్యాణ అనంతరం అన్న ప్రసాదం ఉంటుందని, యువత గడప విక్రం, బొల్లి పవన్, కంబాల సతీష్, గడప పవన్ కుమార్, గడప నరసింహారావులు తెలిపారు.

నేడు సీతారాముల కల్యాణం

- ముస్తాబైన పర్ణశాల

నవతెలంగాణ-దుమ్ముగూడెం

భద్రాచల రామాలయానికి అనుబంధ ఆలయమైన పర్ణశాలలో నేడు సీతారామ కల్యాణ ఏర్పాట్లను ఆలయ అధికారులు పూర్తి చేశారు. శోకవి రాముని కల్యాణం కోసం పర్ణశాల ముస్తాబయింది. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించడంతోపాటు, రహదారి వెంబడి, ఆలయం లోపల, కళ్యాణం జరిగే ప్రదేశంలో చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. సీత కుటీర ప్రదేశంలోని విగ్రహాలను రంగులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కల్యాణానికి వచ్చే భక్తులకు క్యూ లైన్‌లో దర్శనం కల్పించే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల కోసం 5 వేల లడ్డు ప్రసాదంతో పాటు పులిహోర ప్యాకెట్లు అందుబాటులో ఉంచినట్లు ఆలయ ప్రత్యేక అధికారి అనిల్ కుమార్ తెలిపారు. కల్యాణ మండపం వద్ద ఈ ఏడాది వేసవి ఎండలను దృష్టిలో పెట్టుకొని చలువ పంది ళ్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. భద్రాచలం తరహాలోని శ్రీ సీతారాముల కల్యాణం అభిజిత్ లగ్నమందు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

స్వామి వార్లకు పుష్పయాగం

- గరుడ వాహనంపై శ్రీవారు గిరి ప్రదక్షిణ

నవతెలంగాణ-ఎర్రుపాలెం



తెలంగాణ తిరుపతిగా పేరు గాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రం నందు శ్రీ క్రోధి నామ సంవత్సర వసంత నవరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం 8వ రోజు శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి విశేషంగా పుష్పయాగం కార్యక్రమం నిర్వహించారు. ప్రాత:కాల అర్చనలు, నిత్య హెూమం, అనుష్టానములు, ప్రత్యేక పూజల అనంతరం శ్రీ వారికి రంగురంగుల 11 రకాల పుష్పాలతో వేద మంత్రోచ్చారణతో పుష్పయాగం ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములను స్వీకరించారు. స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు అన్నదాన వితరణ చేశారు. 6 గంటల నుండి స్వామి వారు గరుడ వాహనంపై గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో నృత్య కళాకారుల బృందం నృత్యాలతో కోలాట భజనల పాటలతో భక్తులను అలరించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మ కర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, మాజీ చైర్మన్ ఉప్పల జయదేవశర్మ, ఆలయ పర్యవేక్షకులు కె.విజయ కుమారి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్, ఉప ప్రధాన అర్చకులు విజయ దేవశర్మ, అర్చకులు రాజీవ్ శర్మ ఆలయ వేద పండితులు, అర్చకులు, సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు. స్వామి వారి గిరిప్రదక్షిణ నందు శ్రీ వెంకటేశ్వర కోలాట బృందం జమలాపురం వారు కోలాట ప్రదర్శన నిర్వహించారు.







భద్రాద్రిలో స్వచ్ఛంద సంస్థల సేవలు చిరస్మరణీయం

అవసరమైన ప్రతిచోటా మేమున్నామంటూ ఆదివాసీ ప్రాంతమైన భద్రాచలంలో అన్ని రంగాలలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ అవసరమైన ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తూ జాతీయస్థాయిలో భద్రాచలం కీర్తి ప్రతిష్టలు తీసుకొస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులపై నవతెలంగాణ అందిస్తున్న ప్రత్యేక కథనం.





- సేవా కార్యక్రమాలలో

భద్రాద్రికి జాతీయ స్థాయి గుర్తింపు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

రాష్ట్రంలోనే అతిపెద్ద ఉత్సవాల అయినటువంటి సీతారాముల తిరు కల్యాణ బ్రహ్మోత్సవాలైన ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు నిర్వహించే కేంద్రం భద్రాచలం. దేశంలోనే ప్రాముఖ్యత గల ఈ ఉత్సవాలకు దేశ నలుమూలల నుండి వేలాది సంఖ్యలో యాత్రికులు, భక్తులు తరలివస్తారన్న విషయం తెలిసిందే. ఇతర ప్రాంతాల నుండి భద్రాచలానికి వచ్చే అతిథులకు ప్రభుత్వం నుండి అందే సదుపాయాలు సౌకర్యాలతో పాటు భద్రాచలం పట్టణానికి చెందిన పలు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ఇచ్చే ఆతిథ్యంతో భద్రాచల ప్రతిష్ట అంతకంతకు పెరుగుతుందని చెప్పాలి. ప్రధానంగా లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, గ్రీన్ భద్రాద్రి, వికాస తరంగిణితో పాటు వామపక్ష, ప్రజా సంఘాలు, సామాజిక సంఘాలు అన్నదానాలు, అల్పాహార దానాలతో పాటు ఉచిత మజ్జిగ పంపిణీ, చలివేంద్రాలు ఏర్పాటు చేయటమే కాక అవకాశం ఉన్న మేరకు వాటర్ బాటిళ్లు, పానకం సెంటర్లను ఏర్పాటు చేసి యాత్రికులకు, భక్తులకు అండగా నిలుస్తున్నారు. అధికారులతో పోటీపడి మరి స్వచ్ఛంద సేవా సంస్థలు నిర్వహించే సేవల ద్వారా వేలాదిమంది భక్తులకు ఉపశమనం లభిస్తుంది అనటంలో అతిశక్తి లేదు. ఉత్సవాలతోపాటు భద్రాచల నియోజకవర్గానికి ప్రతి సంవత్సరం సంభవిస్తున్న వరదల సమయంలో నిర్వాసితులకు అండగా నిలవడంలో భద్రాద్రి ప్రముఖుల పాత్ర మరువలేనిది. ప్రత్యేకించి పాకాల దుర్గాప్రసాద్, పల్లంటి దేశప్ప, జీఎస్ శంకర్రావు, భీమవరపు వెంకటరెడ్డి, గొల్ల భూపతిరావు, గాదే మాధవరెడ్డి, షేక్ అజీమ్, పలివేల రవికుమార్, పరిమి సోమశేఖర్ వంటి ప్రముఖులు తమ తమ స్థాయిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా వరద బాధితులకు అండగా నిలిచి నిర్వాసితుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని నిలుపుకుంటున్నారు.

వైద్య వృత్తికే వన్నెతెస్తున్న భద్రాద్రి డాక్టర్లు

ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలంలో ఈ ప్రాంత ప్రజలకు అత్యాధునికమైన వైద్యాన్ని అందిస్తున్న భద్రాచల వైద్యులు వారు కేవలం వృత్తికే పరిమితం కాకుండా ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు అవుతూ ప్రత్యక్షంగా, పరోక్షంగా స్వచ్ఛంద సంస్థలను ప్రోత్సహిస్తున్న డాక్టర్ ఆదిమోహన్ రావు, డాక్టర్ బి.వి.సీతారామరాజు, డాక్టర్ కాపుల రవికుమార్, డాక్టర్ రమేష్ చంద్ర, డాక్టర్ దేవరాజు, డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు, డాక్టర్ బి.సుబ్బరాజు, డాక్టర్ చల్లగుండ్ల స్పందన, డాక్టర్ పిన్నింటి రాజశేఖర్, తదితరులు వారి వృత్తిపరంగా సేవలు అందిస్తూనే ఏజెన్సీలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే సందర్భాలలో గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. అంతేకాక ఆదివాసీ ప్రజలకు ఉచితంగా మందులు ఇస్తూ వారి ఔదర్యాన్ని చాటుకుంటున్నారు. వైద్య వృత్తిని వ్యాపారంగా కాకుండా ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో తమ వృత్తిని కొనసాగిస్తూనే ఐఎంఏ, డ్రగ్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ ద్వారా సాధ్యమైనంతవరకు సేవలందిస్తూనే ఇతర స్వచ్ఛంద సంస్థలకు ప్రోత్సహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.



రక్తదాతలకు నిలయం భద్రాచలం

పౌష్టికాహార లోపంతో రక్తహీనతతో బాధపడుతూ తలసిమియా వంటి వ్యాధులకు కేంద్రంగా ఉన్నటువంటి ఏజెన్సీ ప్రాంతంలో రక్తదాతలకు సైతం కేంద్రంగా నిలుస్తుంది. అర్ధరాత్రి అయినా అపరాత్రైన అత్యవసరమైన ప్రతిసారి ఈ ప్రాంత ప్రజలకు రక్తానందిస్తూ ఎంతోమంది రక్త దాతలు రోగుల ప్రాణాలను నిలబెడుతున్నారు. ప్రధానంగా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్, చేగువేరా బ్లడ్ డోనర్స్ క్లబ్, పృథ్వి ఆర్మీ తోపాటు ఎంతోమంది స్వచ్ఛందంగా రక్తదానలను నిర్వహిస్తూ ఈ ప్రాంత ప్రజలకు ప్రాణాలను కాపాడుతున్నారు. అందులో ప్రధానంగా కొప్పుల మురళి, బొల్లి పృథ్వీరాజ్, సింగడాల రామకృష్ణ జిందా, తాళ్లపూడి రాము గుమ్మడి రాజు వంటి వారు సుదీర్ఘకాలంగా అవసరమైన ప్రతి ఒక్కరికి రక్తాన్ని అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

నిరంతరాయంగా కొనసాగుతున్న బీసీఆర్ ట్రస్ట్ సేవలు

కరోనా సమయంలో సుమారు ఏజెన్సీ కేంద్రమైన భద్రాచల ప్రభుత్వ ఆసుపత్రిలో పడకలు చాలక రోగులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో బండారు చంద్రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కరోనా ఐసోలేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసి సుమారు 250 మంది కరోనా బాధితులకు వైద్య సేవలను అందించి వారి ప్రాణాలను కాపాడి ఉమ్మడి జిల్లాలోనే సేవా కార్యక్రమాలలో చాంపియన్గా నిలిచినటువంటి బండారు చంద్రావు ట్రస్టు ఆధ్వర్యంలో సేవలు నిరంతరాయంగా కొనసాగుతూనే ఉన్నాయి. కరోనా ఐసోలేషన్ సెంటర్‌ని నిర్వహించడమే కాక కరోనాతో మృతి చెందిన మృతదేహాలను సైతం బీసీఆర్ ట్రస్ట్ సభ్యులే దాన సంస్కరణలు నిర్వహించి ఆదర్శంగా నిలిచారు. వరదల సమయంలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాక వరద బాధితులకు ఉచితంగా భోజన అవకాశాన్ని కూడా బిసిఆర్ ట్రస్ట్ అందిస్తూ వస్తుంది. అంతేకాక ఏజెన్సీ ప్రాంతంలో ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న వైద్యులను వైద్యుల దినోత్సవం రోజు ప్రత్యేకంగా సన్మానిస్తూ వారి సేవలను కొనియాడుతూ వైద్య వృత్తిలో వారిని ప్రోత్సహించటం బీసీఆర్ ట్రస్ట్‌కి ఆనవాయితీగా వస్తుంది. అమరవీరుల వర్ధంతుల సందర్భంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆసుపత్రికి రక్తనిధిని సమకూర్చుతున్న బిసిఆర్ ట్రస్ట్ అంతటితో ఆగకుండా అమరవీరుల వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని అనాధ వృద్ధ ఆశ్రమాలలో అన్నదానాలతో పాటు పండ్లు, పాలు, ఇతర సామగ్రిని అందిస్తూ వారికి అండగా నిలుస్తుంది. బీసీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యారంగంలో ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రోత్సహిస్తూనే పరీక్షల సమయంలో విద్యార్థులకు ఉచితంగా స్నాక్స్ అందిస్తూ బీసీఆర్ ట్రస్ట్ ప్రత్యేకతను చాటుకుంటుంది. భిన్న సంస్కృతి సంప్రదాయాలకు నిలువైన భద్రాచలంలో ఈ ప్రాంతం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల చరిత్రలతో పునీతమైన ఈ గడ్డ పై స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా సేవా కార్యక్రమాల నిర్వహిస్తున్న వారికి సైతం కొదవలేదని చెప్పాలి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఏజెన్సీలో దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ సేవలు అభినందనీయం

- బహుముఖ సేవా కార్యక్రమాలతో ముందుకెళుతున్న దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ సొసైటీ



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలంలో ఆసరాలేని అభాగ్యులకు అండగా దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ సొసైటీ నిలుస్తుంది. అనేక రకాల సేవ కార్యక్రమాలతో ఏజెన్సీలో తనదైన ముద్ర వేసుకుంటున్న దిశా ప్రొడక్షన్ వెల్ఫేర్ సొసైటీ వారు నిరుపేద కుటుంబాలకు అనేక రూపాలలో సహకారాలను అందిస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నారు. దిశ ప్రొడక్షన్ వెల్ఫేర్ సొసైటీ చైర్మెన్ డివి రాజు, వైస్ చైర్మెన్ కళ్యాణిల ఆదేశానుసారం వారి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో భద్రాచలం పట్టణంలో జిల్లా ఉపాధ్యక్షురాలు పూజల లక్ష్మీ నేతృత్వంలో ఈ కమిటీ అనేక రకాల సేవా కార్యక్రమాలలో ముందుంటుంది. కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక చేయుతున్న అందించడమే కాక రంజాన్ క్రిస్టమస్ వంటి పండగలకు నిరుపేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులు అందించడం అదేవిధంగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సర్వం కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు పూజల లక్ష్మీ నేతృత్వంలో అంబేద్కర్ జ్యోతిరావు పూలే వంటి మహనీయుల జయంతులు వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించి వారి చరిత్రను నేటి సమాజానికి తెలిసేలాగా కృషి చేస్తున్నారు. ప్రత్యేకించి మహిళలకు ఎటువంటి అన్యాయం జరిగిన వేధింపులకు గురైన వెంటనే దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ సొసైటీని సంప్రదిస్తే బాధిత మహిళల పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగేంత వరకు పోరాటం ప్రశంసించదగ్గ విషయంగా నిలుస్తుంది.



ఏజెన్సీలో సేవలను మరింత విస్తృత పరుస్తాం

జిల్లా ఉపాధ్యక్షురాలు పూజల లక్ష్మి

ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలి అన్న లక్ష్యంతో చైర్మెన్ డివి రాజు, వైస్ చైర్‌పర్సన్ కళ్యాణిలు దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ సొసైటీని ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా అనేక రకాల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వారి నాయకత్వంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా భద్రాచలం ఏజెన్సీ వ్యాప్తంగా అనేక రకాల సేవ కార్యక్రమాలను దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ సొసైటీ నిర్వహిస్తుంది. ప్రతి పట్టణానికి కమిటీలను ఏర్పాటు చేసి ఆ కమిటీల ద్వారా సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నాం. భవిష్యత్తులో వారి సహకారంతో మరింతగా సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు దిశా కమిటీ సభ్యులందరూ సిద్ధంగా ఉన్నారు. మహిళలను చైతన్య పరుస్తూ వారికి జరిగిన అన్యాయం పై వారే పోరాడే విధంగా వారిని చైతన్యవంతులు చేయడంలో దిశ ప్రొటెక్షన్ ఎలిఫయర్ కమిటీ ఎప్పుడు ముందు ఉంటుంది. ఈ కమిటీలు నాకు ప్రధాన బాధ్యతలు ఇచ్చిన చైర్మెన్ డివి రాజు, వైస్ చైర్‌పర్సన్ కళ్యాణీలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు.

పదేండ్లకు ప్రారంభమైన రెండవ వంతెన

శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకొని వంతెనను ప్రారంభించిన కలెక్టర్



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

2014 సంవత్సరంలో శంకుస్థాపన చేసిన భద్రాచలం రెండో వంతెన పది సంవత్సరాల తర్వాత శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా చతులమీదుగా ప్రారంభించారు. రూ.98.45 కోట్ల వ్యయంతో నిర్మించబడ్డ ఈ వంతెన 2.3 కిలోమీటర్ల పొడవు కాగా ఇందులో 1.25 కిలోమీటర్లు మేర వంతెన కాగ మిగిలినది అప్రోచ్ రోడ్డుగా నిర్మించబడినది. ఈ వంతెన వెడల్పు 7.5 కాగా ఈ వంతెన మొత్తం మీద 37 స్లాబులతో నిర్మించారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో నిర్మించబడే ఈ వంతెన సుదీర్ఘకాలం నిర్మించడంతో అనేక రకాల విమర్శలను ఎదుర్కొంది. దివ్య క్షేత్రంగా పిలువబడుతున్న భద్రాచలంలో ప్రతి సంవత్సరం శ్రీరామనవమి ఉత్సవాలతో పాటు ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను నిర్వహిస్తుండగా ఈ సందర్భాలలో దేశ నలుమూల నుండి భద్రాచలానికి యాత్రికులు వేల సంఖ్యలో వస్తుండగా ట్రాఫిక్ ఇబ్బందులు తేలతటమే కాక రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో ఈ సమస్యకు



శాశ్వత పరిష్కారం కోసం గతంలో ఈ ప్రాంత ప్రజలు చేసిన పోరాట ఫలితంగా 2014లో బ్రిడ్జి ప్రారంభానికి అప్పటి స్థానిక శాసనసభ్యులు సున్నం రాజయ్య నేతృత్వంలో జాతీయ రహదారుల మంత్రి నితిన్ ఘట్కారి చేతుల మీదుగా పునాదిరాయి పడింది. బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టిన కాంట్రాక్టర్ అత్యంత నిర్లక్ష్యాన్ని వహిస్తూ పది సంవత్సరాల పాటు నిర్మాణాన్ని సాగదీశారు. ఏది ఏమైనాప్పటికీ ఈ ప్రాంత ప్రజల కలను శ్రీరామనవమి ఉత్సవాలలో పూర్తయినందుకు ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భద్రాచలం రెండో వంతెనను కలెక్టర్ ప్రియాంక అలా ప్రారంభించగా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీ పీఓ ప్రతి జైన్, జాతీయ రహదారుల శాఖ ఈఈ యుగంధర్, డీఈ శైలజతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాములోరి లగ్గానికి సిరిసిల్ల చీరె

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



భద్రాద్రి సీతారాముల కల్యాణానికి సిరిసిల్ల సీతమ్మ కల్యాణం చీర ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వెల్ది హరిప్రసాద్ ఇస్తున్నారు. ఈ చీర ప్రత్యేకత ఈ చీర బరువు 800 గ్రాములు ఉంటుంది. ఇందులో రెండు గ్రాముల బంగారం, 150 గ్రాముల వెండి, పట్టు దారాలతో చేశారు. చీర కొంగులో సీతారాముల కల్యాణం బొమ్మనేయడం విశేషం.

భద్రాచలంలో శ్రీ రామచంద్ర స్వామి వారి మూల విగ్రహం చరిత్ర

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



భద్రుడు అనే ఋషి శ్రీ రాముడిని ఒక వరం అడిగాడు. అసలు భద్రుడు ఎవరు అంటే...మేరు పర్వత రాజుకి ఇద్దరు కొడుకులు. రత్నుడు, భద్రుడు ఇద్దరూ విష్ణు భక్తులు. ముక్తి పొంది పర్వతాలుగా మారారు. రత్నుడు అన్నవరంలో రత్నగిరిగా, భద్రుడు భద్రాచలంలో 'భద్రగిరి'గా మారారు. ఆ వరం ఏంటంటే నేను తిరిగే ఈ కొండల్లో నీవు కొలువై వుండాలి. దానికి రాముడు నేను ఇప్పుడు సీతను వెతకటానికి వెళ్తున్నాను. తాను దొరికిన తర్వాత తిరిగి వచ్చినపుడు నీ కోరిక తీరుస్తాను అని మాట ఇచ్చి వెళ్ళిపోయాడట. కానీ తర్వాత రాముడు తాను ఇచ్చిన మాట మరచిపోయి తన అవతారాన్ని చాలించి వైకుంతానికి వెళ్ళిపోయాడు. అది తెలిసిన భద్రుడు ఘోరతపస్సు చేయటంతో శ్రీ మహావిష్ణువు రామావతారంలో సీతాలక్ష్మణ సమేతంగా వచ్చి ఆ కొండపై వెలిసాడు. అయితే ఆయన వచ్చే కంగారులో రామావతారంలో ఉపయోగించిన బాణం, విల్లుతో పాటు విష్ణువు చేతిలో వుండే శంఖచక్రాలను కూడా తనతో తీసుకువచ్చేశాడని అక్కడ వెలిసే కంగారులో ఎప్పుడూ కుడివైపునే లక్ష్మణుడు ఎడమవైపున నిల్చొన్నట్లు పురాణాలను బట్టి తెలుస్తుంది. అందుకే భద్రాచలంలో మూల విగ్రహం ఎక్కడా లేని విధంగా వుంటుంది. రాములవారి విగ్రహం నాలుగు చేతులతో వుండగా లక్ష్మణ స్వామి ఎడమవైపున వున్నట్లు కనపడుతుంది. ఆయన నాలుగు చేతులలో కుడివైపున వున్న రెండు చేతులలో శంఖము, బాణము వుండగా, వున్న రెండు చేతులలో విల్లు, చక్రము కనిపిస్తాయి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

విద్యారంగములోనైనా..ఆధ్యాత్మిక సేవలోనైనా

చెక్కుచెదరని "మాగంటి" కీర్తి ప్రతిష్టలు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

అక్షరాలు చాలే నా మీ కథను రాయాలంటే వెయ్యేళ్లు పట్టేనా ఈ నేల మిమ్మల్ని మరువాలంటే విద్యా ఆధ్యాత్మిక సేవ రంగంలో అస్తమించని మాగంటి సూర్యుడా భద్రాచలం ఏజెన్సీలో అటు విద్యారంగంలోనైనా ఇటు ఆధ్యాత్మిక సేవలోనైనా మరో వంద సంవత్సరాలు గుర్తుండే ఏకైక పేరు మాగంటి సూర్యం..





భద్రాచలం ఏజెన్సీలో పూర్తిస్థాయిలో రవాణా సౌకర్యాలు కూడా లేని రోజుల్లోనే అత్యధిక ఆధునిక విద్యను ఈ ప్రాంత విద్యార్థులకు అందించేందుకు లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు నెలకొల్పి వ్యాపార ధోరణితో కాకుండా అందరికీ అత్యున్నతమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలను నిర్వహిస్తూ రాష్ట్రంలోనే భద్రాచల విద్యార్థుల ప్రతిభను వెలిగెత్తి చాటిన మాగంటి సూర్యం. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు స్థాపించిన నాటి నుండి సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలను సాధిస్తూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టి విద్యార్థుల విజయాలనే తన విజయాలుగా భావించి విద్యారంగంలో నూతన వరవడిని సృష్టించిన మాగంటి సూర్యం.

విద్యారంగంపై తనకున్న అమితమైన ప్రేమతో ఏజెన్సీలో అందరికీ విద్యను అందించాలని లక్ష్యంతో ప్రయివేట్ విద్యా సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం భద్రాచలం ప్రయివేటు విద్యాసంస్థల అధ్యక్షులుగా 10 సంవత్సరాల పాటు పనిచేసి విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మాగంటి జీవించినంత కాలం ఆధ్యాత్మిక రంగంలోనూ కళా రంగంలోనూ మాగంటి సూర్యం చేస్తున్న సేవలను గుర్తించిన అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం కొండపాల కోటీశ్వరావుని దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మెన్‌గా నియమిస్తూ రామాలయ పాలకమండలి సభ్యులుగా మాగంటి సూర్యానికి అవకాశం కల్పించింది.

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ట్రస్టు బోర్డు సభ్యులుగా సేవలందించిన మాగంటి సూర్యం తన పదవి కాలం మొత్తం కూడా ఆలయ అభివృద్ధికి ఆలయానికి వచ్చే భక్తులకు వసతుల కల్పనకు విశేష కృషి చేశారు. భద్రాచలం శ్రీ శిరిడి సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షులుగా పది సంవత్సరాల పాటు పనిచేసిన మాగంటి సూర్యం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ప్రసిద్ధ ఆలయంగా భద్రాచలం శిరిడి సాయిబాబా ఆలయం నిలిపారు అనటంలో అతిశయోక్తి లేదు. ఆలయాన్ని పునర్మించటంతో పాటు భక్తులకు అన్నదాన సదనాన్ని నిర్మించటం సాయిబాబా వారికి స్వర్ణ కిరీటాన్ని భక్తుల సహకారంతో తయారు చేయించడంతో పాటు స్వర్ణమాలను కూడా మాగంటి సూర్యం హయాం లోనే బాబా వారికి చేయించడం జరిగింది. అంతేకాకుండా తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర మంత్రిగా ఉన్న కాలంలో అనేక పర్యాయాలు బాబఆలయానికి మంత్రిని పిలిపించడంతో పాటు స్వర్ణ కిరీట దార్ణం కార్యక్రమంలో కూడా తుమ్మల నాగేశ్వరావు చేతుల మీదుగా బాబా వారికి అలంకరింప చేసి భద్రాచలం సాయిబాబా ఆలయ ప్రాముఖ్యతను ఉమ్మడి జిల్లాలో చాటారు. బాబా భక్తుల సౌకర్యార్థం చలివేంద్రాలు నిత్యాన్నదానాలు వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాక ప్రతి శ్రీరామనవమికి భక్తులకు వివిధ రూపాలలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పలు సేవలు నిర్వహించడం ఒక మాగంటికే సాధ్యం అని చెప్పాలి. వీటితో పాటు బాబాలయానికి ఎదురుగా ఉన్నటువంటి శ్రీ వల్లి దేవత సుబ్రహ్మణ్య స్వామి ఆలయాన్ని మాగంటి సూర్యం కుటుంబ సభ్యులు పున:నిర్మించి ఆలయానికి కావలసిన అన్ని వసతులను ఏర్పాటు చేయటమే కాక ప్రతి కార్తీక మాసంలో ప్రత్యేక కార్యక్రమాలతో మహిళా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కార్తీక మాస ఉత్సవాలను నిర్వహించడంలో మాగంటి సూర్యం కుటుంబ సభ్యుల సేవలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. అంతేకాకుండా గ్రామ దేవతల విషయంలోనూ మాగంటి సూర్యానికి ఉన్న భక్తిని ప్రతిబింబించేలా మెడికల్ కాలనీలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఎదురుగా శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయాన్ని అభివృద్ధి చేసి ప్రతి సంవత్సరం అమ్మవారి ఉత్సవాల నిర్వహించడంతోపాటు ఆ చుట్టుపక్కల భక్తులకు ఉగాది వేడుకల సందర్భంలో అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తూ గ్రామ దేవతల పట్ల మాగంటి సూర్యానికి ఉన్న భక్తిశ్రద్ధలకు ప్రత్యక్ష సాక్షంగా శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయం ఉన్నది అని చెప్పడంలో ఎటువంటి సంకోచనం లేదు. ఇటు విద్యారంగంలోనూ ఆధ్యాత్మిక రంగంతో పాటు రోటరీ క్లబ్ అధ్యక్షులుగా అనేక రకాల సేవలు అందించిన మాగంటి రెడ్ క్రాస్ సొసైటీ కూడా అధ్యక్షులుగా పనిచేసి తనకున్న సేవా గుణాన్ని చాటిచెప్పారు.

అంతేకాకుండా కళా రంగంలో కూడా మాగంటి సేవలు మరువలేనివి. ప్రత్యేకించి శ్రీశ్రీ కవితలను అమితంగా ప్రేమించే మాగంటి సూర్యం కళాకారులను ప్రోత్సహిస్తూ తన విద్యా సంస్థల ప్రాగణంలోనే అనేక రకాల కళారూప ప్రదర్శనలకు వేదికలను ఇవ్వటమే కాక భద్రాచలంలో జరిగే ప్రతి కళా ఉత్సవాలలో తన భాగస్వామ్యాన్ని కల్పిస్తూ కవి సమ్మేళనాలను నిర్వహిస్తూ సాహితీ స్రవంతి వంటి కళా సేవా సంఘాలను ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రోత్సహించారు. విద్య ఆధ్యాత్మిక కళా రంగాలతో పాటు సామాజిక సేవలో చెరగని ముద్ర వేసిన మాగంటి సూర్యం భౌతికంగా దూరమై ఆరు సంవత్సరాలు గడిచినప్పటికీ మరో వంద సంవత్సరాలు అయిన మాగంటి సూర్యం కీర్తి ప్రతిష్టలు చెక్కుచెదరని శిఖరంలా ఈ ప్రాంతంలో నిలిచే ఉంటాయని అతని చేతిలో తయారైన విద్యా మేధావులు అభిప్రాయపడుతున్నారు.